APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం 2లో

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రిక లో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.
-ఎడిటర్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | శనివారం | 23 మే 2026 | సంపుటి : 17 | సంచిక : 252 | పేజీలు : 12 | వెల : 5/-



## తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

- విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా
- విద్యారంగంలో అనేక మార్పులు సూచిస్తూ నివేదిక
- అంతలోనే రాజీనామా చేయడంపై సర్వత్రా చర్చ

2వ పేజీలో..

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- మిగతా వారికి కూడా ఈ ప్రయోజనం అందవద్దా
- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశం రిజర్వేషన్ల నుంచి బయటపడేనా
- ఐఎఎస్ తల్లిదండ్రుల పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగతావారికి అడ్డుపడుతున్నారని అభిప్రాయపడింది. గతంలో సిజెఐగా పనిచేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగతుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను

మిగతా 2వ పేజీలో..

## భూములపైనే కాంగ్రెస్ కన్ను!



- భూ దోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ
- భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంతజిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతు ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడం లేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్

మిగతా 2వ పేజీలో..

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం




- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు హెచ్చరిక

**హైదరాబాద్, నీలగిరివార్త :**
బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫార్మా సిటీకి మాత్రమే కేంద్ర పర్యావరణశాఖ అనుమతి ఇచ్చిందని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉందని వెల్లడించారు. ఫార్మా సిటీని కొనసాగిస్తామని ఓ వైపు కోర్టుకు చెబుతూ.. రేవంత్ ప్రభుత్వం జిమ్మిక్కు చేస్తోందని విమర్శించారు. ఫార్మా సిటీ వస్తే దానికి అనుబంధంగా కనీస సౌకర్యాలు ఎడ్యుకేషన్, హౌసింగ్ రావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్‌చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ

మిగతా 2వ పేజీలో..

## 2వేల కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్స్

- అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
- అభినందించిన మంత్రి దామోదర



2వ పేజీలో..

# 3 ట్రిలియన్ల టార్గెట్!

- ఆర్థిక బలోపేతం దిశగా సర్కారు లక్ష్యం
- మరోసారి వెల్లడించిన రేవంత్ ప్రభుత్వం
- బ్యాంకర్ల మీటింగ్‌లో డిప్యూటీ సీఎం స్పష్టం
- తెలంగాణ వృద్ధి రేటు 10.7 శాతమని వెల్లడి
- పట్టణీకరణతో సేవలరంగానికి భారీ అవకాశాలు
- విద్యార్థుల రుణాలు భవిష్యత్‌కు పెట్టుబడులు
- వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షలకు పెంపుపై నిర్ణయం




**హైదరాబాద్, నీలగిరివార్త :**
సంక్షేమ పథకాలు, ఆర్థిక స్వావలంబన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మహిళా సాధికారత, మూసీ పునరుజ్జీవంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యతలను ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. శుక్రవారం మహాత్మాజ్యోతి రావు పూలే ప్రజాభవన్ లో జరిగిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్, ÷నాన్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ÷నాన్స్ - ఎ÷-లానింగ్ సెక్రెటరీ గౌరవ్ ఉప్పల్, ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ మోహన్, ఎస్బీఐ సీజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 20147 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు దాదాపు రూ.9.43 లక్షల కోట్లకు చేరుకోవడం, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం గొప్ప విషయమని చెప్పారు. రాష్ట్రం 130.78 శాతం క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తితో ముందుకు సాగడం

మిగతా 2వ పేజీలో..

## డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

- పౌర సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా 'కాంప్రహెన్సివ్ రోడ్ మ్యాప్'
- ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్ అనుసంధానించేలా 'ఎకో సిస్టం'
- 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్ సమ్మిట్'లో మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్సిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ఫైనాన్స్

మిగతా 2వ పేజీలో..



## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

వేద పాఠశాలకు భూమిపూజ

**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహ స్వామి దర్శనం

మిగతా 2వ పేజీలో..

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ.12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన

మిగతా 2వ పేజీలో..



## హైదరాబాద్‌లో టెస్లా ఇవి కార్ల షోరూం

మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ 2లో..



## నీట్ పేపర్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్ 2లో..




## కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన 2లో..

## కోట్లల్లో డిప్యూటీ కలెక్టర్ ఆస్తులు

- అక్రమ ఆస్తులపై ఎసిబి సోదాలు
- డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

**హైదరాబాద్, నీలగిరివార్త :**
మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా గతంలో పని చేసిన వంశీ మోహన్ నివాసంలో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని ఆయనకి సంబంధించిన 8 ఇళ్లపై ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు చేసి తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో వంశీ మోహన్‌కు సంబంధించి.. రూ.వందల కోట్ల ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. అతడిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును అధికారులు నమోదు చేశారు. పెద్దఎత్తున ప్రభుత్వ ఆస్తులు కాజేసినట్లు

మిగతా 2వ పేజీలో..



# తెలంగాణ విద్యా రంగంలో సంచలనం

## విద్యా కమిషన్ చైర్మన్ పదవికి ఆకునూరి మురళి రాజీనామా



**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ విద్యా రంగంలో సంచలనం చోటుచేసుకుంది. రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి తన పదవికి రాజీనామా చేశారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను ఈ కీలక బాధ్యతల్లో నియమించింది. అయితే, తన పదవికి నాలుగు నెలల ముందుగానే రాజీనామా లేఖను ప్రభుత్వానికి సమర్పించడం రాష్ట్ర రాజకీయ, విద్యా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ విద్యా రంగంపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించిన అనంతరం ఆకునూరి మురళి ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. విద్యా సంస్కరణల నివేదిక పూర్తి కావడంతో తన బాధ్యత ముగిసిందని పేర్కొంటూ, తన రాజీనామా లేఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. విద్యా సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన తొలి విద్యా కమిషన్ చైర్మనే ఇలా అర్ధాంతరంగా తప్పుకోవడంతో, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానాలు, నూతన విద్యా చట్టాల రూపకల్పన ఏ మలుపు తిరుగుతుందనేది ఆసక్తికరంగా మారింది. ఇంకా నాలుగు నెలల పదవీ కాలం మిగిలి ఉండగానే ఆయన ఈ పదవి నుంచి తప్పుకోవడం గమనార్హం.

# మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరు కానున్న కేటీఆర్.. బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి





**హైదరాబాద్, నీలగిరివార్త :** మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

# అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

**చాందీపూర్ :** స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి 1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది.

# 2వేల కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్స్

- అరుదైన రికార్డ్ సాధించిన నిమ్స్
- అభినందించిన మంత్రి దామోదర



**హైదరాబాద్, నీలగిరివార్త :** నిమ్స్ హాస్పిటల్ మరో అరుదైన మైలురాయిని చేరుకుంది. దేశంలో 2 వేల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్లు చేసిన ప్రభుత్వ హాస్పిటల్‌గా రికార్డు సృష్టించింది. 1989లో నిమ్స్‌లో తొలి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, తాజాగా 2000ల కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసినట్టు నిమ్స్ డైరెక్టర్, డాక్టర్ బీరప్ప శుక్రవారం ప్రకటించారు. నిమ్స్ యూరాలజీ, నెఫ్రాలజీ విభాగం డాక్టర్లు, సిబ్బంది అద్భుతమైన పనితీరుతోనే ఈ అచీవ్‌మెంట్‌ను సాధించగలిగామని బీరప్ప తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిమ్స్‌కు సంపూర్ణ సహకారం అందిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు 2000 మంది కిడ్నీ రోగులకు నూతన జీవితం ప్రసాదించిన నిమ్స్.. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు పెద్ద అండగా నిలిచింది. కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సల్లో దాదాపు 95 శాతం మంది రోగులు ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా పూర్తిగా ఉచితంగా చికిత్స పొందినట్లు బీరప్ప వెల్లడించారు. శస్త్రచికిత్స మాత్రమే కాకుండా, అవయవ మార్పిడి అనంతరం జీవితాంతం అవసరమయ్యే మందులను కూడా ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిమ్స్ యూరాలజీ విభాగం హెడ్, డాక్టర్ రాహుల్ రాజ్‌ను బీరప్ప అభినందించారు. యూరాలజీ విభాగం ఆధ్వర్యంలోనే ఈ ఘనత సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన బహుళ రక్తనాళాల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు, చిన్నారుల్లో ట్రాన్స్‌ఎ÷-లాంట్లు, రీ-ట్రాన్స్‌ప్లాంట్లు వంటి సవాలుతో కూడిన ఆపరేషన్లను యూరాలజీ టీమ్ విజయవంతంగా నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. దక్షిణ భారతదేశంలో ప్రభుత్వ హాస్పిటల్‌లో తొలి రోబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ కూడా నిమ్స్‌లోనే నిర్వహించడం విశేషం.నిమ్స్ వైద్య బృందం సాధించిన ఈ అరుదైన ఘనతపై ఆరోగ్యశాఖమంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందనలు తెలిపారు.

# హైదరాబాద్‌లో టెస్లా ఇవి కార్ల షోరూం

## మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ



**హైదరాబాద్, నీలగిరివార్త :** ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదారాబాద్‌లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. టెస్లా దీర్ఘకాలిక సాంకేతిక లక్ష్యాలకు తెలంగాణలో ఉన్న ఎకోసిస్టం బాగా సరిపోతుందని ఆయన తెలిపారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

## రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన

**ముంబై :** కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. ఆర్‌బీఐ ఏటా మిగులు నిధులను కేంద్ర ప్రభుత్వానికి డివిడెండ్ రూపంలో చెల్లిస్తుంది. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చిత పరిస్థితుల్లో ప్రభుత్వానికి ఈ మొత్తం ఊరట కల్పించే అంశం. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో ఆర్‌బీఐ సెంట్రల్ బోర్డు డైరెక్టర్లు నిర్వహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ స్థాయిలో డివిడెండ్ చెల్లించడం ఇదే తొలిసారి.

# నీట్ పేపర్ లీకేజీపై దర్యాప్తు ముమ్మరం

## లాతూర్‌కు చెందిన డాక్టర్ అరెస్ట్

**ముంబై :** లీకైన నీట్ గెస్ పేపర్‌ను కొనుగోలు చేసిన ఒక డాక్టర్‌ను సీబీఐ అదుపులోకి తీసుకున్నది. ఆయన ఆసుపత్రిలో ప్రత్యేక క్లాసులు నిర్వహించి నీట్ గెస్ పేపర్ లీక్ చేయడంపై ప్రశ్నిస్తున్నది. మహారాష్ట్రలోని లాతూర్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ మనోజ్ శిరూరేకు ఇప్పటికే అరెస్టయిన ఎన్టీఏ కమిటీలో సభ్యుడైన పూణెలికు చెందిన ప్రొఫెసర్ పీవీ కులకర్ణి, ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ మోటెగావ్‌కర్‌తో పరిచయం ఉన్నది. ఈ నేపథ్యంలో తన మేనల్లుడు, మేనకోడలు కోసం నీట్ గెస్ పేపర్‌ను ఆయన కొనుగోలు చేసినట్లు సీబీఐ దర్యాప్తులో తేలింది. దీంతో గురువారం లాతూర్‌లో డాక్టర్ మనోజ్‌ను సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పూణెలిలోని తమ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. ఆ తర్వాత ఢిల్లీకి తీసుకెళ్లి ఆయన అరెస్ట్‌ను ప్రకటించనున్నారు. కాగా, నీట్ పరీక్షకు కొన్ని రోజుల ముందు డాక్టర్ మనోజ్‌కు చెందిన లాతూర్‌లోని ఆసుపత్రిలో పీవీ కులకర్ణి ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు సీబీఐ తెలిపింది. ఆర్‌సీసీ క్లాసెస్ డైరెక్టర్ శివరాజ్ కుమారుడు కూడా ఈ క్లాస్‌లకు హాజరైనట్లు పేర్కొంది. ఈ ఆసుపత్రిలోనే నీట్ గెస్ పేర్ లీకైనట్లు సీబీఐ నిర్ధారించింది. ఈ నేపథ్యంలో శివరాజ్ కుమారుడు, డాక్టర్ మనోజ్ మేనకోడలు, మేనల్లుడిని కూడా సీబీఐ అధికారులు విడివిడిగా ప్రశ్నించారు. మరోవైపు నీట్ పరీక్షకు ముందు కుమార్తె కోసం లీకైన ప్రశ్నాపత్రాన్ని రూ. 5 లక్షలకు కొనుగోలు చేసినట్లు భావురావు కదమ్‌పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో నాందేడ్‌లోని ఆ నివాసంపై సీబీఐ రైడ్ చేసింది. సుమారు ఎనిమిది గంటల పాటు జరిగిన సోదాల్లో కీలక పత్రాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. భావురావు కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించారు. తదుపరి విచారణ కోసం పుణెలోని తమ కార్యాలయానికి రావాలని భావురావు, ఆయన కుటుంబ సభ్యులను సీబీఐ ఆదేశించింది. అయితే మే 3న నీట్ ఎగ్జామ్‌ను నిర్వహించగా పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో మే 12న ఆ పరీక్షను ఎన్టీఏ రద్దు చేసింది.

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

మొదటిపేజీ తరువాయి..



కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ.75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ.1.68 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు అందజేశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో రుణ సంస్కృతి తిరిగి పునరుద్ధరించబడింది. ప్రభుత్వ నిర్ణయాల వల్ల బ్యాంకులలో వ్యవసాయ నిరర్ధక ఆస్తులు 5.23 శాతం నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణలో ఉద్యానవన రంగంతో పాటు ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని మంత్రి అన్నారు.

# కోట్లల్లో డిప్యూటీ కలెక్టర్ ఆస్తులు

మొదటిపేజీ తరువాయి..

వంశీ మోహన్‌పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. శేరిలింగంపల్లితో పాటు పలు ప్రాంతాల్లో వంశీ మోహన్ ఆర్డీవోగా పనిచేశారు. అలాగే అబ్దుల్లాపూర్ మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాల భూమిని ఆయన కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు భూమిని తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి.. దానిని రియల్టర్‌కు కట్టబెట్టినట్లు విమర్శలు వచ్చాయి. ఒక ఓ రియల్టర్ నుంచి 10 ప్లాట్లు గిఫ్ట్ డీడ్‌ను వంశీ మోహన్ తీసుకున్నట్లు కూడా ఈ సోదాల్లో ఏసీబీ గుర్తించినట్లు తెలుస్తుంది. ఈ ఆదాయానికి మించిన ఆస్తుల వ్యవహారంలో వంశీ మోహన్‌ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నారు.

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు.

# 3 ట్రిలియన్లు టార్గెట్!

మొదటిపేజీ తరువాయి..

అద్వితీయ విషయని ఆయన చెప్పారు. వ్యవసాయ రుణాల విషయంలో లక్ష్యాలను మించి బ్యాంకులు రుణాలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసి 101.88 శాతం సాధించడం గర్వించదగ్గ విషయంగా చెప్పారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు మరియు అనుబంధ రంగాలకు కిసాన్ క్రెడిట్ కార్డు సహా వివిధ పథకాల ద్వారా బ్యాంకులు అందిస్తున్న మద్దతు అభినందనీయం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామిక రంగంలో దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటని డిప్యూటీ సీఎం చెప్పారు. ఈ నేపథ్యంలో బ్యాంకులు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళ, దళిత, గిరిజన యువ పారిశ్రామికవేత్తలకు రుణాల పంపిణీపై బ్యాంకులు మరింత దృష్టి పెట్టాలని అన్నారు. విద్యార్థులకు ఇచ్చే రుణాల విషయంలో బ్యాంకులు మరింత సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు ఇచ్చే రుణాలు యువతపై మనం పెట్టే భవిష్యత్ పెట్టుబడి అని ఆయన చెప్పారు. సంక్షేమం-అభివృద్ధి రెండింటిని జోడెడ్లుగా పరుగులు తీయగలవని ప్రజాప్రభుత్వం చేతల్లో నిరూపించిందని అన్నారు. సమగ్రాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, ఉపాధి సృష్టి పట్ల మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ఆయన పునరుద్ఘాటించారు.

# భూములపైనే కాంగ్రెస్ కన్ను!

మొదటిపేజీ తరువాయి..




నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35 శాతం ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80శాతం కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

మొదటిపేజీ తరువాయి..

బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ప్లాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీడిజైన్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు.

# నేడు యాదాద్రికి సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు విశ్రాంతి తీసుకుంటారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 23 శనివారం మే 2026 సంపుటి : 15 సంచిక :361 పేజీలు 12 వెల : 5/-

## పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

- కొందరికే రిజర్వేషన్లు దక్కితే మిగతా ప్రజలు ఏం కాను
- ఇలా అయితే దేశంలో రిజర్వేషన్ల నుంచి బయటపడేనా

న్యూఢిల్లీ,మే22,నీలగిరి వార్త



రిజర్వేషన్లపై సుప్రీం సంచలన వ్యాఖ్యలు చేసింది. కొందరే వీటిని పదేపదే అనుభవించడం ద్వారా మిగ తావారికి అడ్డువంలో సిజెఐగా పని చేసిన బిఆర్ గవాయ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. తాజాగా ఇప్పుడు సుప్రీం ధర్మాసనం కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసింది. వెనుకబడిన తరగ తుల్లోని ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల

# ఇంధన రంగం కుదేలు..

'రెడ్ జోన్'లోకి ప్రపంచంలోని అన్ని చమురు సంస్థలు!

- ఇరాన్ యుద్ధం కారణంగానే అంతర్జాతీయంగా ఇంధన సంక్షోభం తలెత్తిందన్న ఐఈఏ చీఫ్ బిరోల్
- వెంటనే హర్ముజ్ జలసంధిని తెరవాలని సూచన

హర్ముజ్ ను తెరవకపోతే పలు దేశాల్లో చమురు నిల్వలు అట్టడుగు స్థాయికి పడిపోతాయని హెచ్చరిక

తాజాగా అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఈఏ) సంచలన హెచ్చరికలు జారీ చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఇంధన నిల్వలు వేగంగా క్షీణిస్తుండటంతో అంతర్జాతీయ చమురు మార్కెట్లు మునుపెన్నడూ లేని విధంగా 'రెడ్ జోన్' లోకి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రాబోయే సీజన్‌లో ప్రపంచవ్యాప్తంగా ప్రయాణాల డిమాండ్ భారీగా పెరగనుండటం, మరోవైపు చమురు సరఫరా నిలిచిపోవడంతో త్వరలోనే మార్కెట్లు తీవ్ర ప్రమాదకర స్థాయిలోకి ప్రవేశించబోతున్నాయని ఐఈఏ చీఫ్ ఫాతిహ్ బిరోల్ స్పష్టం చేశారు. లండన్‌లో నిర్వహించిన ప్రపంచ ఇంధన భద్రత ప్రత్యేక సదస్సులో పాల్గొన్న ఆయన... ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఇరాన్ చుట్టూ నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగానే ఈ అంతర్జాతీయ ఇంధన సంక్షోభం తలెత్తిందని బిరోల్ విశ్లేషించారు. ఈ గండం నుంచి గట్టెక్కాలంటే.. గ్లోబల్ చమురు రవాణాకు అత్యంత కీలకమైన 'హర్ముజ్ జలసంధి'ని




ఎలాంటి షరతులు లేకుండా, పూర్తిగా తిరిగి తెరవడమే ఏకైక పరిష్కార మార్గమని స్పష్టం చేశారు. ఒకవేళ పశ్చిమాసియా దేశాల నుంచి ప్రపంచ సరఫరాను శాసించే ఈ హర్మ్యాజ్ జలసంధిని యథాతథంగా తెరవడంలో విఫలమైతే, గ్లోబల్ చమురు సరఫరా లింక్ పూర్తిగా కట్ అవుతుందని... దీనివల్ల వివిధ దేశాల్లో ఉన్న అత్యవసర చమురు నిల్వలు అట్టడుగు స్థాయికి పడిపోతాయని ఆయన వివరించారు....మిగతా 2 లో...

## గుండెలే కాదు.. ఊపిరితిత్తులపైనా

# ఎండ దెబ్బ...

- దేశవ్యాప్తంగా కొనసాగుతున్న వడగాలులు ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్న వైనం
- వేడి గాలులు, పెరిగిన కాలుష్యం కారణంగా అధికమవుతున్న శ్వాసకోశ సమస్యలు
- గతేడాదితో పోలిస్తే ఈసారి ఆస్తమా, శ్వాస సంబంధిత బాధితులు పెరిగారని చెబుతున్న వైద్యులు
- ఆస్తమా రోగులు, వృద్ధులు, బయట పనిచేసే వారికి ముప్పు ఎక్కువని నిపుణుల హెచ్చరిక

దేశవ్యాప్తంగా కొనసాగుతున్న తీవ్రమైన ఎండలు, వడగాలుల ప్రభావం కేవలం వడదెబ్బ, డీహైడ్రేషన్, నీరసం వంటి సమస్యలకే పరిమితం కావడం లేదు. ఈ భగభగలు మన ఊపిరితిత్తుల ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని, శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్న వారి సంఖ్య పెరుగుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఇప్పటికే పలు రాష్ట్రాలకు వడగాలుల హెచ్చరికలు జారీ చేయగా, ఊపిరితిత్తుల ఆరోగ్యంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ...మిగతా 2 లో...



# రాజన్న సిరిసిల్ల జిల్లా లో విషాదం







నీలగిరి వార్త వేములవాడ

స్నేహితులతో కలిసి..ఈత కోసం ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి సిరిసిల్ల శివారులోని రామప్ప ఆలయం పరిధి లోని మానేరు వాగులో ఈత కోసం వెళ్లి ఇద్దరు మృత్యువాత.. తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో నీ గోపాలరావుపల్లె పరిధి లో మానరు వాగులో ఘటన6 గురు స్నేహితులు ఆవుల శివకుమార్, పులి అభిలాష్,పులి సాయి చరణ్,మంద అభిలాష్ ల తో కలిసి ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ అల్లం మణికంఠ లు ఉదయం వెళ్లిన విద్యార్థులు..మానేరు వాగు లో నీటి కుంట లో ఈత కోసం దిగి...సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్(17), చీర్ల వంచ ఆర్ అండ్ ఆర్ కాలనీ కి చెందిన అల్లం మణికంఠ (17) గల్లంతుభయాందోళనతో తోడు స్నేహితులు కేకలు వేసి, స్థానికులకు సమాచారం అందించారు.. ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు తెలిపారు అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు చేరుకొని నీటిలో మునిగిన మణికంఠ, హరిచరణ్ గౌడ్ లను వెలికి తీశారు.కుటుంబ సభ్యులు హరిచరణ్ గౌడ్, మణికంఠ లకు సిపిఆర్ చేసి.. బ్రతికించాలని ప్రయత్నాలు చేశారు.అయినప్పటికీ అప్పటికే మృతి చెందడంతో బోరుణ విలపించారు పోలీసులు చేరుకొని, మృతదేహాలను సిరిసిల్ల దవాఖానకు పోస్టుమార్టం కోసం తరలించారు..మృతుల్లో అల్లం మణికంఠ.. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మేనల్లుడి కొడుకు పోస్టుమార్టం వద్దకు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, కౌన్సిలర్లు పార్టీ నేతలు భారీగా చేరుకున్నారు వృత్తుల కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్ళపల్లి ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు..




## మలేషియాలో 6న

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరు కానున్న కెటిఆర్
- బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మే22,నీలగిరి వార్త

మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6 న కౌలాలంపూర్‌లో జరిగే తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ రామారావు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమ బ్రోచర్‌ను మాజీ మంత్రి ,ఎమ్మెల్యే జి .జగదీశ్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా కేసీఆర్ పేరును గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ లేని లోటు రెండున్నర ఏండ్లుగా కనిపిస్తుందని వెల్లడించారు. ...మిగతా 2 లో...

## భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ..

# రైతన్నలపై ఏదీ...

- భూ ఆక్రమణలపై ఎందుకు స్పందించడ లేదు
- సిఎం రేవంత్ తీరుపై

మండిపడ్డ కెటిఆర్

హైదరాబాద్,మే22,నీలగిరి వార్త

కాంగ్రెస్ ప్రభుత్వానికి భూముల దోపడీ మీద ఉన్న శ్రద్ధ దేశానికి అన్నంపెట్టే రైతులపై లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.




## ఫ్యూచర్ సిటీ పేరుతో

# రియల్ వ్యాపారం

- బిఆర్ఎస్ రాగానే ఫ్యూచర్ సిటీ రద్దు చేస్తాం
- మాజీమంత్రి హరీష్ రావు హెచ్చరిక

హైదరాబాద్,మే22( ప్రజా క్రాంతి):

బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి.. కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న ఫ్యూచర్ సిటీ ఇచ్చి ఒదని తెలిపారు. డీవియేషన్ ఉంటే రైతుల భూములు చేస్తు న్నారని తెలిపారు. 75శాతం ఫార్మా సిటీ ఉండి... మిగతా 25శాతం మిగతావి ఉండాలని అన్నారు. కానీ..

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

- వ్యవసాయాధార పరిశ్రమలకు రుణాలు పెంచాలి
- సంప్రదాయ వ్యవసాయ రునాలకే పరిమితం కారాదు
- బ్యాంకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,మే22,నీలగిరి వార్త:




తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో బ్యాంకులు చురుకైన భాగస్వాములు కావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. బ్యాంకర్లు కేవలం సాంప్రదాయ పంట రుణాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రుణాల పంపిణీని భారీగా పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గ్రామీణ తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయమని, ఈ అవకాశాన్ని బ్యాంకులు ఉపయోగించు కోవాలని ఆయన ఆకాంక్షించారు. ...మిగతా 2 లో...

# ఇంధన రంగం కుదేలు...

మొదటిపేజీ తరువాయి

సంక్షోభానికి గల ప్రధాన కారణాలు :వేగంగా కరిగిపోతున్న మిగులు నిల్వలు: ఈ ఇంధన సంక్షోభం ప్రారంభమైన కొత్తలో ప్రపంచ దేశాల వద్ద అవసరానికి మించి మిగులు చమురు నిల్వలు ఉన్నప్పటికీ, ప్రస్తుత ఉద్రిక్తతల కారణంగా అవి వేగంగా కరిగిపోతున్నాయి.సమ్మర్ డిమాండ్ ఎఫెక్ట్: దీనికి తోడు రాబోయే వేసవి కాలంలో ప్రయాణాలు విపరీతంగా పెరిగి ఇంధనానికి డిమాండ్ ఊహించని రేంజ్‌లో ఎక్కువ కానుంది.సరఫరా లేకపోవడం, డిమాండ్ విపరీతంగా పెరగడం అనే ఈ రెండు కారణాల వల్ల రాబోయే జులై లేదా ఆగస్టు నెలల నాటికి ప్రపంచ చమురు మార్కెట్లు మునుపెన్నడూ లేని విధంగా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయే గండం పొంచి ఉందని బిరోల్ హెచ్చరించారు. ఈ ఇంధన సంక్షోభం గనుక ముదిరితే భారత్ లాంటి దిగుమతులపై ఆధారపడే దేశాలపై పెట్రోల్, డీజిల్ ధరల భారం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

# గుండెలే కాదు.. ఊపిరితిత్తులపైనా ఎండ దెబ్బ...

మొదటిపేజీ తరువాయి

ఊపిరితిత్తులపై వేడి ప్రభావం ఎలా ఉంటుంది?అధిక ఉష్ణోగ్రతలు శ్వాసకోశ వ్యవస్థను అనేక విధాలుగా దెబ్బతీస్తాయని నిపుణులు వివరిస్తున్నారు. "తీవ్రమైన వేడి గాలిని పీల్చడం వల్ల శ్వాసనాళాల్లోని మ్యూకోసా పొర పొడిబారిపోతుంది. దీనివల్ల ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం పెరుగుతుంది," అని న్యూఢిల్లీలోని పీఎస్ఆర్ఐ హాస్పిటల్ పల్మనాలజిస్ట్, సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ నీతూ జైన్ తెలిపారు. శరీరం తనను తాను చల్లబరచుకోవడానికి అధిక శక్తిని వినియోగించడం వల్ల శ్వాస వేగవంతం అవుతుందని, ఇది ఆయాసం, అలసటకు దారితీస్తుందని ఆమె వివరించారు.అంతేకాకుండా, అధిక ఉష్ణోగ్రతలు పట్టణ ప్రాంతాల్లో వాయు కాలుష్యాన్ని మరింత తీవ్రతరం చేస్తాయి. వేడి కారణంగా గాలిలో ధూళి కణాలు, పీఎం10 వంటి కాలుష్య కారకాల స్థాయిలు పెరిగిపోతాయి. ఇటీవలే ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో వడగాలుల సమయంలో గాలి నాణ్యత క్షీణించడంతో అధికారులు గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్-1 చర్యలను అమలు చేయడం ఇందుకు నిదర్శనం.తేమతో మరింత ప్రమాదంవేడికి తేమ తోడైతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది. "గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట త్వరగా ఆవిరి కాదు. దీనివల్ల శరీరం చల్లబడే ప్రక్రియ మందగిస్తుంది. ఇది ఇప్పటికే ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారి సమస్యలను మరింత జఠిలం చేస్తుంది," అని డాక్టర్ జైన్ పేర్కొన్నారు. అధిక తేమ.. కాలుష్య కారకాలను, అలర్జీలను, పొగను భూమికి దగ్గరగా బంధించి ఉంచుతుంది. ఫలితంగా శ్వాసనాళాలకు చికాకు కలిగిస్తుంది. పొడి వేడి గాలి, తేమతో కూడిన వేడి గాలి రెండూ ఊపిరితిత్తుల ఆరోగ్యానికి హానికరమేనని ఆమె స్పష్టం చేశారు.పెరుగుతున్న ఆస్తమా, శ్వాసకోశ సమస్యలు గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఈసారి శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, ఆస్తమా కేసులు అధికంగా నమోదవుతున్నాయని పల్మనాలజిస్టులు చెబుతున్నారు. గాలిలో కాలుష్య కణాల స్థాయి పెరగడం వల్ల ఆస్తమా ఉన్నవారిలో సమస్య తీవ్రమవుతోంది. ఆయాసం, దగ్గు, పిల్లికూతలు, అలసట, కఫం ఎక్కువగా ఉత్పత్తి కావడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి.వీరికి ముప్పు ఎక్కువ ఆస్తమా, సీఓపీడీ వంటి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు, వృద్ధులు, ధూమపానం చేసేవారు, బయట ఎక్కువ సేపు పనిచేసేవారు ముఖ్యంగా ప్రమాదంలో ఉన్నారు. ట్రాఫిక్ పోలీసులు, నిర్మాణ రంగ కార్మికులు, డెలివరీ సిబ్బంది వంటి వారు గంటల తరబడి ప్రత్యక్షంగా ఎండలో పనిచేయడం వల్ల అధిక ముప్పును ఎదుర్కొంటున్నారు. తీవ్రమైన వేడి, కాలుష్యం కలయిక దీర్ఘకాలంలో ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని శాశ్వతంగా దెబ్బతీసే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. జాగ్రత్తలు తప్పనిసరి ఈ నేపథ్యంలో ఊపిరితిత్తులను కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. ఆ సమయంలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో ఉంటాయి. తీసుకోవాల్సిన ఇతర జాగ్రత్తలు: గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. సూర్యరశ్మి నేరుగా ఇంట్లోకి రాకుండా కర్టెన్లు ఉపయోగించాలి. శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు, ఎలక్ట్రోలైట్లు ఉన్న ద్రవాలు ఎక్కువగా తీసుకోవాలి. వదులుగా ఉండే లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ లేదా గొడుగు తప్పనిసరిగా వాడాలి.ఆస్తమా, సీఓపీడీ రోగులు వేసవిలో తమ మందులను ఎట్టి పరిస్థితుల్లోనూ మానవద్దని డాక్టర్ జైన్ ప్రత్యేకంగా సూచించారు.

# ఎంఎస్ పీ ప్రకటనలో రైతులను మరోసారి మోసం చేసిన మోదీ ప్రభుత్వం

### బోయపల్లి బోర్డు వద్ద వరికల్లాలను సందర్శించిన సిపీఎం నాయకులు

,నీలగిరి వార్త:తాండూర్

తాండూర్ మండలంలోని బోయపల్లి బోర్డు వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న వరికల్లాలను సిపీఎం పార్టీ తాండూరు మండల కార్యదర్శి దాగం రాజారాం మరియు వ్యవసాయ కార్మిక సంఘం తాండూరు మండల అధ్యక్షులు వేల్పుల శంకర్ సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి మాట్లాడిన వారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2026-27 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలు ఎంఎస్ పీ రైతులను మరోసారి మోసం చేసే విధంగా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.రైతుల పరిస్థితి ప్రస్తుతం కొనబోతే కొరివి-అమ్మబోతే అడవి అన్న చందంగా మారిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షెట్‌పేట్ మండలంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో రైతులు వరికల్లాల వద్దనే రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, కొంతమంది రైతులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. గోనె సంచుల కొరత, లారీలు అందుబాటులో లేకపోవడం, హమాలీల కొరత, కొనుగోలు ప్రక్రియలో జాప్యం వంటి సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాత్రింబవళ్లు కల్లాల వద్దే రైతులు పడిగాపులు కాచినా ప్రభుత్వాలు స్పందించడం లేదని మండిపడ్డారు.ఎన్నికల సమయంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతులకు జ2ం50 శాతం ఆధారంగా మీగా ఇస్తామని నరేంద్ర మోదీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ప్రకటించిన ఎంఎస్ పీ మాత్రం ూ2ంఖీూ ఖర్చుల ఆధారంగానే నిర్ణయించబడిందని విమర్శించారు. ఇది వాస్తవ సాగు వ్యయాలకు చాలా తక్కువగా ఉంటుందని, రైతులు తమ పంటలను ఈ ధరలకు విక్రయిస్తే భారీ నష్టాలు తప్పవని అన్నారు.గత ఏడాది కాలంగా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, డీజిల్ తదితర సాగు పెట్టుబడి వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోయాయని, కానీ రైతులకు సరైన మద్దతు ధరలు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ వ్యవసాయ వ్యాపార సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘం తరఫున కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం జ2ం50 శాతం వద్ద ఎంఎస్ పీ కి చట్టబద్ధ హామీ కల్పించాలని, అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను విస్తరించాలని, అన్ని పంటలకు హామీతో కూడిన కొనుగోలు వ్యవస్థను అమలు చేయాలని, సాగు పెట్టుబడి ఖర్చులను సబ్సిడీల ద్వారా తగ్గించాలని, రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దుర్గం నాన్నయ్య, కొమ్మ రామచందర్ తదితర రైతులు పాల్గొన్నారు.




# కేంద్రానికి ఆర్‌బిఐ శుభవార్త

### రూ.2.87 లక్షల కోట్లు డివిడెండ్ ప్రకటన

ముంబయి,మే22(,నీలగిరి వార్త:

కేంద్ర ప్రభుత్వానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్‌న్యూస్ చెప్పింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ. 2.87 లక్షల కోట్లు డివ్విహించిన 623వ సమావేశంలో డివిడెండ్ చెల్లింపులపై నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆదాయ, వ్యయాల మధ్య తేడానే మిగులు నిధులుగా వ్యవహరిస్తారు. ఈ మిగులు నిధులను కేంద్రానికి ఏటా బదిలీ చేస్తుంది. ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ బ్యాంకుల డివిడెండ్ల రూపంలో ఖజానాకు రూ. 3.16 లక్షల కోట్లు సమకూరుతాయని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

# పదేపదే కొందరికే రిజర్వేషన్లు ఇస్తే ఎలా

మొదటిపేజీ తరువాయి

పిల్లలకు రిజర్వేషన్ ప్రయోజనాలను కొనసాగించాలని కోరడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఉన్నత స్థితికి చేరుకున్న కుటుంబాలు పదేపదే రిజర్వేషన్ ప్రయోజనాలు పొందడంపై ఆందోళన వ్యక్తం చేసింది.దేశంలో రిజర్వేషన్ల ఫలాలు అందుకొని సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలు.. తరతరాలుగా అదే కోటాను కోరుకోవడంపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులై, ప్రభుత్వ సర్వీసుల్లో ఉంటూ పూర్తి స్థాయిలో స్థిరపడినప్పుడు, ఇక వారి పిల్లలకు రిజర్వేషన్ల కోటా ఎందుకని అత్యున్నత న్యాయస్థానం సంచలన ప్రశ్నలు సంధించింది. వెనుకబడిన వర్గాల్లోని 'క్రీమీలేయర్' పరిమితులు, రిజర్వేషన్ల మినహాయింపులపై దాఖలైన పిటిషన్లను విచారించిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ బి.వి. నాగరత్న మాట్లాడుతూ.. విద్య, ఆర్థిక సాధికారత ద్వారా సమాజంలో ఒక స్థాయి లభిస్తుందని పేర్కొన్నారు. 'రిజర్వేషన్ల ద్వారా ఒకసారి ఉన్నత స్థాయికి చేరుకున్నాక కూడా, మళ్లీ వారి పిల్లల కోసం కోటాను ఆశించడం సరికాదు. ఇలాగైతే మనం రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. ఒక వ్యక్తి సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండవచ్చుని.. కానీ, రిజర్వేషన్ల ప్రయోజనం పొంది తల్లిదండ్రులు ఉన్నత స్థానాలకు వెళ్లినప్పుడు వారి పిల్లల పరిస్థితి మారుతుందని, ఇక్కడ ఒక సమతుల్యత అవసరమని కోర్టు స్పష్టం చేసింది. ఒకే కుటుంబంలో ఉన్నత వర్గాలే అన్ని అవకాశాలను చేజిక్కించు కుంటే, అదే వర్గంలోని అత్యంత వెనుకబడిన పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. రిజర్వేషన్ల ఫలాలు కేవలం కొందరికే పరిమితం కాకుండా, సమాజంలో కిందిస్థాయిలో ఉన్న చివరి వ్యక్తికి కూడా అందాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుతం ఓబీసీలకే పరిమితమైన 'క్రీమీ లేయర్' నిబంధనలను, మరింత శాస్త్రీయంగా అమలు చేయడంపై న్యాయస్థానం దృష్టి సారించింది. 1992 నాటి చారిత్రాత్మక 'ఇంద్ర సాహ్ని' కేసులో సుప్రీంకోర్టు ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లను సమర్థిస్తూనే, వారిలో 'క్రీమీలేయర్' వర్గాలను మినహాయించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ. 8 లక్షలు దాటిన వారితో పాటు.. ఉన్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు, ఐఏఎస్, ఐపీఎస్ వంటి సీనియర్ బ్యూరోక్రాట్లు, మిలిటరీలో టాప్ ఆఫీసర్ల పిల్లలను ఆదాయంతో సంబంధం లేకుండా క్రీమీలేయర్ కింద పరిగణించి కోటా నుంచి మినహాయిస్తున్నారు. అయితే, ఈ మినహాయింపులను సవాల్ చేస్తూ కోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఇక, ఈ కేసులో సుప్రీంకోర్టు.. కేంద్ర ప్రభుత్వానికి, ఇతర సంబంధిత వర్గాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

మంథని ప్రతినిధి,నీలగిరి వార్త



సింగిల్ విండో కార్యాలయంలో నిధుల దుర్వినియోగం పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు, జిల్లా సహకార అధికారికి మంథని మండలం గోపాలపూర్ గ్రామానికి చెందిన దాసరి సమ్మయ్య వినతి పత్రాన్ని శుక్రవారం అందించారు. 2020 సంవత్సరం నుండి మంథని ప్యాక్స్ లో పలు వ్యవహారాల పైన నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఉన్నతాధికారులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ వ్యాపారం

మొదటిపేజీ తరువాయి

75శాతం మిగతా వ్యాపారం చేసి.. కేవలం 25శాతమే ఫార్మా వచ్చేలా చేస్తున్నారని విమర్శించారు. ఇది చట్ట ప్రకారం చెల్లదన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో కాంగ్రెస్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని.. ఫార్మా సిటీని రీస్టోర్ చేస్తామని స్పష్టం చేశారు. 'ఇది నా మాట కాదు.. పార్లమెంట్ చట్టం. ఫార్మా సిటీ వస్తే లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని మేము ప్రారంభించాం. మన దగ్గర నుంచి ఒక్క ఫార్మా కంపెనీ బయటికి వెళ్లొద్దని చేశాం. ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయింది. లాస్ట్ వన్ ఇయర్ ఎలక్షన్ ఉంటుంది. రేవంత్ సర్కార్ ఏమీ చేయలేదు. భూములు పంచి పెడితే బ్యాక్ ఎండ్ ఏదో లబ్ది పొందాలని ఎలాన్ చేశారు. ఫార్మా సిటీ అభివృద్ధి చెందితే బీఆర్ఎస్‌కు పేరు వస్తుందని ఇలా చేశారు. ఉన్నది ఉన్నట్టుగా అక్కడ ఫార్మా సిటీనే వస్తుంది' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

# మలేషియాలో 6న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయలేక పోతుందని, కేసీఆర్ ఇచ్చిన పథకాలనూ ఇవ్వలేక పోతుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయామని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అమెరికా దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో గతంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు డల్లాస్‌లో జరిగాయని వివరించారు. దేశంలో బీజేపీ పాలనలో చిన్న పిల్లలకు రక్షణ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న పిల్లలపై అఘాయిత్యాలు చేస్తున్న నిందితులను పట్టుకునే శక్తి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ త్వరంలో ప్రారంభమవుతుందని, రైతులకు విత్తనాలు ,ఎరువులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి పాత గురువు, చీకటి గురువు చెప్పినట్లు రైతులను వ్యవసాయానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు .రైతాంగాన్ని ముంచి వ్యవసాయ సబ్సిడీలు దోచుకోవాలనే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదని అన్నారు.ప్రపంచ వ్యాప్తంగా ఏం జరిగిన ట్వీట్ చేసే రాహుల్ గాంధీ తెలంగాణలో మైనర్ బాలిక ఘటన పై ఎందుకు ట్వీట్ చేయ లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రజలకు , మహిళలకు శ్రీరామ రక్ష అని అన్నారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ ప్రెసిడెంట్ మహేష్ బిగాల, మైటా ప్రెసిడెంట్ తిరుపతి,ఉమెన్స్ వింగ్ సుప్రియ, బీఆర్ఎస్ మలేసియా ప్రెసిడెంట్ చిట్టీ బాబు, శివ, రాష్ట్ర నాయకులు నరసింహ రెడ్డి, నంద్యాల దయాకర్ రెడ్డి, ధర్మేందర్ రెడ్డి, పడాల సతీష్, రవి యాదవ్ పాల్గొన్నారు.

# భూదోపిడీ మీద ఉన్న శ్రద్ధ.. రైతన్నలపై ఏదీ...

మొదటిపేజీ తరువాయి

మొన్నటికి మొన్న రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి భూ హారతి ద్వారా కేసముద్రంలో అసైన్డ్ పట్టాలు ఆక్రమించాడని ఆరోపించారు. శంషాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచరులు 90 ఎకరాల సీలింగ్ భూమిని తహసీల్దార్, కలెక్టర్ స్థాయిలో ఉత్తర్వులు ఇచ్చి వేల కోట్ల భూమిని దోపిడీ ఎలా చేశారో ఏసీబీ దాడిలో దొరికారు. అయినా కూడా ఇలాంటి వాటిపై రేవంత్ రెడ్డి దృష్టి పెట్టడని విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లు చేపట్టక రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వానికి పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ధాన్యం కొనుగోళ్లపై చేపట్టిన సమీక్ష తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. డబ్బు సంచుల మీద ఉన్న శ్రద్ధ ధాన్యం సంచుల సేకరణలో లేదని మండిపడ్డారు. తెలంగాణ వ్యాప్తంగా వడ్లు కొనక 45 రోజుల్లో 10 మంది చనిపోతే ఒక్కరు కూడా చనిపోలేదని సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సిగ్గు లేకుండా అబద్దాలు ఆడుతున్నారు. మంత్రి సొంత జిల్లాలో మహ్మద్ నసీరుద్దీన్ అనే రైతుల ధాన్యం రాశిపైనే మృతి చెందాడన్నారు. జనగామ జిల్లా ఏనెబావిలో కాంటాలు పెట్టడంలేదని కాంగ్రెస్ కార్యకర్తలే ఆందోళన చేరన్నారు. ఇనేక సంఘటనలు జరిగాయన్నారు. ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి, ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు ఓ కాంగ్రెస్ నాయకుడు మా పార్టీ నాయకుడికి ఫోన్ చేసి ధాన్యం ప్రభుత్వం కొనుడు ఎందయ్యా, మాకు లేని పని పెట్టిండు మీ కేసీఆర్ అని చెప్తున్నాడు. రాష్ట్రంలో ఇప్పటివరకు 35? ధాన్యం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కానీ రేవంత్ రెడ్డి, అతని మంత్రులు 80? కొనుగోలు చేశామని అబద్దాలు చెప్తున్నారని మండిపడ్డారు. రైతుల ఇబ్బందుల మీద అవగాహన లేకుండా రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఊరికైనా పోదాం.. ఎక్కడన్నా మీరు చెప్పినట్లు 80 శాతం పంట కొనుగోళ్లు చేశారని నిరూపిస్తే మేము ఏ శిక్షకైనా సిద్ధమని రేవంత్ రెడ్డికి కేటీఆర్ ఛాలెంజ్ విసిరారు. రేవంత్‌లో అగౌరవంగా మాట్లాడే భాష తనకు రాదన్నారు.

# గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వాలి

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో క్రెడిట్-డిపాజిట్ నిష్పత్తి రికార్డు స్థాయిలో 130.78 శాతం నమోదు కావడం గొప్ప విశేషం అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బ్యాంక్ డిపాజిట్లు రూ. 9.43 లక్షల కోట్లుగా ఉంటే, అడ్వాన్సులు (రుణాలు) రూ. 12.33 లక్షల కోట్లకు చేరాయి. వ్యవసాయ రంగానికి రుణాల పంపిణీలో రాష్ట్రం అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిర్ణీత లక్ష్యం కంటే ఎక్కువగా 102 శాతం ప్రగతిని నమోదు చేయడం హర్షణీయం. రాష్ట్రంలో పంట రుణాల పంపిణీ రూ. 75,486 కోట్లకు చేరిందని, వ్యవసాయ రంగానికి మొత్తంగా రూ. 1.68 లక్షల కోట్ల రుణాలన నుంచి 4.71 శాతానికి తగ్గాయి. తెలంగాణట నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, సైలోల నిర్మాణానికి బ్యాంకులు ఉదారంగా రుణాలు ఇవ్వాలి. అలాగే రాష్ట్రంలో ఉన్న దాదాపు వెయ్యి రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు తగిన ఆర్థిక మద్దతు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉంది. వ్యవసాయాన్ని ఆధునికీకరించేందుకు, యాంత్రీకరణను ప్రోత్సహించేందుకు గానూ ప్రభుత్వం రూ. 147.91 కోట్ల బ్జడెట్‌ను కేటాయించింది. కౌలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పంట రుణాలు అందేలా బ్యాంకులు బాధ్యత తీసుకోవాలి. వీటితో పాటూ పర్యావరణ హితమైన సోలార్ వ్యవసాయం, మైక్రో ఇరిగేషన్ పద్ధతులకు రుణ సదుపాయాన్ని గణనీయంగా పెంచాలని మంత్రి తెలిపారు.

# తరుగు' పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దు

**దేవరకొండ నీలగిరి వార్త**

తరుగు' పేరిట రైతులను నిలువు దోపిడీ చేయొద్దు అని పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి అన్నారు.శుక్రవారం దేవరకొండ మండలం కొండభీమనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పిలుపు మేరకు . నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... .రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతన్నల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడ్డాయి అని ఆయన అన్నారు. రోజుల తరబడి కల్లాల్లో ఉన్న ధాన్యపు రాశులను పరిశీలించిన ఆయన, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ధాన్యం తరలించేందుకు సరిపడా లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాల్లో వడ్లు రోజుల తరబడి పేరుకుపోతున్నాయి అని ఆయన అన్నారు.రైతులు తీసుకొచ్చిన వడ్లలో అధికంగా తేమ, నాణ్యత పేరుతో అనవసర కోతలు విధిస్తున్నారు. ఆయన తెలిపారు.పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు.పంట వేసిన నాటి నుంచి పండించిన పంటను అమ్ముకునే వరకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు.కాంటాలు సకాలంలో జరగక రైతులు ఎండలో, వర్షంలో రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది ఆయన అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేక అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అని ఆయన అన్నారు.కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు ఆలస్యం అవడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు.అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోతున్నా సరైన రక్షణ చర్యలు తీసుకోవడం లేదు అని ఆయన అన్నారు.అన్ని కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కాంటాలు



నిర్వహించాలి అని ఆయన డిమాండ్ చేశారు.సరిపడా లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని వెంటనే తరలించాలి..రైతుల వడ్లలో అన్యాయ కోతలు నిలిపివేయాలి అని ఆయన కోరారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,సర్పంచులు పల్లా శ్రీకాంత్ రెడ్డి, ఆదరాపు హరిక్రిష్ణ,తోటకూరి వెంకటయ్య, స్థానిక ఉప సర్పంచ్ కడారి సైదులు, ముదిగొండ సంజీవ, అప్పనాల తిరుమల్,గుండాల వెంకట్, ఇటుకల రాజు, బొడ్డుపల్లి ఏడుకొండల,కడారి అచ్చయ్య, జక్కుల అంజి, కడారి శ్రీను, జబ్బు ఉమ్మయ్య తదితరులు ఉన్నారు

# మొక్కజొన్న లారీ డ్రైవర్ల ఆందోళన

**దేవరకొండ నీలగిరి వార్త**

ఖమ్మం జిల్లా పరిసర గ్రామాల నుంచి సొసైటీ ద్వారా సేకరించిన మొక్కజొన్నను చిలకమర్రి సిడబ్ల్యుసి గోదాముకు తరలించిన లారీలు 10 రోజులుగా దిగుమతికి నోచుకోకపోవడంతో డ్రైవర్లు రోడ్డుపైనే ఆందోళనకు దిగారు.

**ప్రధాన అంశాలు:**

సమస్య: ఈ నెల 16న గోదాముకు చేరిన మొక్కజొన్న లారీలను "శాంపిల్స్" సాకుతో దిగుమతి చేయకుండా నిలిపివేశారు. దిగుమతి చేయకపోగా, వచ్చిన లారీలను తిరిగి పంపిస్తామనడంతో డ్రైవర్లు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.

ఇబ్బందులు: 10 రోజులుగా లారీల్లోనే ఉంటున్న డ్రైవర్లకు తాగునీరు, బాత్రూమ్ సౌకర్యాలు కూడా లేవు. ఎండకు, వానకు రోడ్డుపైనే నానా అవస్థలు పడుతున్నారు.

డిమాండ్: శాంపిల్స్ పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే లారీలను దిగుమతి చేసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఆందోళనలో పాల్గొన్నవారు: ఎడ్ల వెంకన్న, బి. పాపారావు, బంగారయ్య, భద్రం, నాగేశ్వరరావు, బాలు, చంద్రశేఖర్, ధర్మ, శ్రీనివాస్, మస్తాన్ తదితరులు.

**వాయిస్ ఓవర్ కోసం షార్ట్ వెర్షన్:**

"ఖమ్మంలో మొక్కజొన్న లారీ డ్రైవర్ల పాట్లు... 10 రోజులుగా గోదాము బయటే పడిగాపులు. తాగే నీళ్లు లేవు, బాత్రూమ్ సౌకర్యం లేదు. శాంపిల్స్ పేరుతో లారీలు వెనక్కి పంపిస్తున్నారు. వెంటనే దిగుమతి చేసుకొని న్యాయం చేయాలని డ్రైవర్ల డిమాండ్."




**స్క్రోల్ కోసం:**

ఖమ్మం: చిలకమర్రి సిడబ్ల్యుసి వద్ద మొక్కజొన్న లారీల నిలిపివేత । 10 రోజులుగా రోడ్డుపైనే డ్రైవర్లు । తాగునీరు, బాత్రూమ్ లేక అవస్థలు । శాంపిల్స్ పేరుతో వెనక్కి పంపిస్తున్నారని ఆవేదన । ప్రభుత్వం స్పందించాలని డిమాండ్.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన







**జయశంకర్ భూపాలపల్లి.మే 22,**

**నీలగిరి వార్త,**

సరస్వతి నది అంత్య పుష్కరల సందర్భంగా కాళేశ్వరం లో పరం పర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు ప్రత్యక్షంగా వీక్షించి కళాకారులను అభిన ందించారు.సాంప్రదాయ, సాంస్కృతిక విలువలను ప్రతిబింబించేలా నిర్వహిం చిన ఈ నృత్య ప్రదర్శనలు సభకు హాజరైన వారందరినీ అలరించాయి. కళాకారుల ప్రతిభ, నైపుణ్యం, భావ వ్యక్తీకరణ ప్రేక్షకుల ప్రశంసలను అందుకుంది.ఈ సందర్భంగా గవర్నర్ దంపతులు కళల పరిరక్షణ, అభివృద్ధికి ఇటువంటి కార్యక్ర మాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిర్వాహకులు పరం పర సంస్థ చేపట్టిన ఈ కార్యక్రమం సాంస్కృతిక వారస త్వాన్ని కొనసాగించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సంకీర్త్, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తదితరులు వీక్షించారు

# పుష్కరాల్లో ప్రతిరోజు త్రివేణి సంఘమ స్థానంలో నవరత్న హారతి.

**జయశంకర్ భూపాలపల్లి.మే 22నీలగిరి వార్త,**

12 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగనున్న త్రివేణి సంగమం వద్ద కాశీ పండుతులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించారు.ఇట్టి వేడుకలను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంప తులు, కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు వీక్షించారు సరస్వతి నవరత్నమాల స్తోత్రం తొమ్మిది హారతులు.ఓంకార హారతి పాపాలు పోగొట్టి దీపంలా నిలబెడుతుంది.నాగ హారతి – సర్పదో షాన్ని పోగొట్టి సంతానాన్ని, ఆరోగ్యా న్ని ప్రసాదిస్తుంది పంచ హారతి – దీర్ఘాయుష్షును ఇస్తుంది. సూర్య హారతి రోగాలను మాపి యోగశక్తిని, ఆరోగ్యాన్ని ఇస్తుంది.చంద్ర హారతి – పాడి పంట లను, దాంపత్య సౌఖ్యాన్ని, మన: శాంతి నిస్తుంది.నంది హారతి – ధర్మ బుద్ధిని, కీర్తిని, భక్తిని, యుక్తిని, శక్తిని, విద్యా బుద్ధినిస్తుంది.సింహ హారతి. ధైర్య సాహసాన్ని, నాయకత్వాన్ని, విజయా న్నిస్తుంది.కుంభ హారతి సంపదను, సంతుష్టిని, పుష్టిని కోటి సుఖాలను అందిస్తుంది.నక్షత్ర హారతి – నిర్మలమైన మనస్సును, సౌందర్యాన్ని, కీర్తిని అంది స్తుంది.సరస్వతి నవరత్న మాలా హారతు లు వారణాసి కాశీలో గంగా హారతి ఇచ్చే 7 గురు పండితులచే వైభవంగా నిర్వహించారు. దాదాపు గంటన్నర పాటు జరిగిన ఈ 9 హారతులు వీక్షించి భక్తులు కనులారా వీక్షించారు.



## దేవరకొండ ఆర్టిసి డిపో నుండి సరస్వతి అంత్య పుష్కరాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి సరస్వతి అంత్య పుష్కరాలను పురస్కరించుకొని కాళేశ్వరం పుణ్య క్షేత్రానికి ప్రత్యేక డీలక్స్ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ విజయకుమారి తెలిపారు. జూన్ 1వరకు కనీసం 30 మంది భక్తులు బుకింగ్ చేసుకున్నచో బస్సు నడిపిస్తామని తెలిపారు. కాళేశ్వరం( పుష్కర స్నానం, ముక్తేశ్వర స్వామి దేవాలయం), ధర్మపురి( శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం), కొండగట్టు (శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం), వేములవాడ (శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం) దర్శించుకోవచ్చని తెలిపారు. పెద్దలకు రూ.1600, పిల్లలకు రూ.1000 చార్జీలు వర్తిస్తాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని దేవరకొండ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 9848847149966659989009490266319652999240 నంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు.

## -బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారం

## -మాదిగల మహాశక్తి జండా ఎగరాలని పిలుపు

-సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

ఐక్యతతోనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. జిల్లా కేంద్రంలో జే ఫంక్షన్ హాల్లో మాదిగల ఓట్లు మాదిగలకే అనే నినాదంతో మాదిగ మహాశక్తి నాయకులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నా కానీ మాదిగల బతుకులు మారడం లేదని రాష్ట్రంలో 70 లక్షల మంది మాదిగలు ఉంటే అగ్రకులాలైన రెడ్లు, కమ్మలు వెలమలు, అధికారాన్ని చలాయిస్తూ మాదిగలను, బహుజన కులాలను పావులుగా, ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగల ఓట్లు మాదిగలకే వేసుకుంటే మన సత్తా ఏందో తెలుస్తదని ఓటుకి ఎంత బలం ఉందో అగ్రకులాల కు వణుకు పుడుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 50 వేలకు మంది పైగా మాదిగలు ఉన్నారని మన ఓట్లు మనమే వేసుకుంటే బీసీల సహకారంతో మాదిగలు రాజ్యాధికారాన్ని ఏర్పాటు చేయవచ్చని అన్నారు. మాదిగల మహాశక్తి జండా ఎగరాలని రిజర్వేషన్లు ఉన్న ఫలాలు అందటంలో పాలకులు నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మాల కుటుంబాలకే, సీట్లు మంత్రి పదవులు దక్కాయని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్, ప్రొఫెసర్ కనకయ్య, దుర్గయ్య గౌడ్, బండారు సుధాకర్, కేవీ, మాచర్ల సైదులు, డేవిడ్, మస్తాన్, దయానందశీ, జయశంకర్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.






## కౌమార బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పురపాలక సంఘం నందు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న ' ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం సంజయ్ కాలనీ లోని బస్తి దవఖానా నందు మెప్మా ఆద్వర్యంలో " కౌమార బాలికలు అనగా 15 నుండి 18 సంవత్సరాల మద్య వయసు గల బాలికలు " హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఇట్టి క్యాంప్ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలేజ మున్సిపల్ కమిషనర్ యం. రమదుర్గ రెడ్డి ప్రారంభించడం జరిగింది, ఇట్టి క్యాంప్ కౌమార బాలికలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఇట్టి క్యాంప్ లో మెప్మా టిఎంసి జగమంతు, జంగాల కాలనీ బస్తి దవఖానా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రగన సాధన్, సంజయ్ కాలనీ మెడికల్ ఆఫీసర్ బల్గీర్, స్టాఫ్ నర్సులు మరియు మెప్మా ఆర్పిలు పాల్గొనడం జరిగింది.



## గుడిపూడి వెంకటేశ్వర రావు ను లయన్స్ క్లబ్ సభ్యులు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సుధా బ్యాంక్ ఆడిటోరియంలో లయన్స్ వైస్ డిస్టిక్ గవర్నర్ ఇటీవల ఎన్నికైన గుడిపూడి వెంకటేశ్వరరావు ను సుధా బ్యాంకు పాలకవర్గం ఘనంగా సన్మానించడం జరిగింది. 52 సంవత్సరాల సుదీర్ఘ సూర్యాపేట లయన్స్ క్లబ్ చరిత్రలో ఒక లయన్ సభ్యుడు 8 జిల్లాలలో ఉన్న లయన్స్ క్లబ్బుల సముదాయానికి గవర్నర్ గా ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా సుధా బ్యాంక్ ఎండి పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ గుడిపూడి వెంకటేశ్వరరావు ఎన్నిక కావడం సూర్యాపేట పట్టణంలో ఒక చారిత్రక సంఘటన. చిరకాలం గుర్తుండిపోయే గొప్ప విషయం అని చెప్పారు. సుధా కో ఆపరేటివ్ బ్యాంకు,సూర్యాపేట చైర్మన్ లయన్ మీలా మహాదేవ్ , ఎండి లయన్ పెద్ది రెడ్డి గణేష్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో లయన్స్ వైస్ డిస్టిక్ట్ గవర్నర్ ఎలక్ట్ ఎం జె ఎఫ్ లయన్ గుడిపూడి వెంకటేశ్వర్ రావు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంకు వైస్ చైర్మన్ లయన్ కక్కిరేణి శేఖర్ , డిస్టిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ రాచర్ల కమలాకర్ రావు, లయన్ కొండ సంతోష్ , లయన్ పటేల్ నర్సింహా రెడ్డి, లయన్ బొనగిరి భాస్కర్ , లయన్, తోట శాంప్రసాద్, శ్రవణ్ కుమార్, అడ్వకేట్ , లయన్ ఇరిగి కోటేశ్వరి, లయన్ పొనుకోటి నిర్మల, మహిల సభ్యులు ప్రెసిడెంట్ ప్రమిల రహేం మరియు స్ఫూర్తి లేడీస్ క్లబ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



## వైభవంగా సాంస్కృతిక సంబురాలు

## అలరించిన నృత్యాలు, ఆటలు, పాటలు

### ప్రత్యేక ఆకర్షణగా పలువురి ప్రదర్శనలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల కొత్త చెరువు బండ్ పార్క్ లో సాంస్కృతిక సంబురాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతీ, యువకుల జానపద, ఆధ్యాత్మిక, సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఆటలు, పాటలు, ప్రత్యేక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యువజన, క్రీడ, టూరిజం వారోత్సవాలు ఈ నెల 23 వ తేదీ వరకు నిర్వహించనున్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఎస్పీ నాగేంద్రచారి, సీపీఓ శ్రీనివాసాచారి యువజన, క్రీడల శాఖ అధికారి రాందాస్ మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.






## సూపర్వైజర్ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో వగరూరులో గ్రామంలో కిశోరి వికాసం అవగాహన సదస్సు.

**మంత్రాలయం, మే 22 నీలగిరి వార్త**

మంత్రాలయం మండలం వగరూరు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టార్ సూపర్వైజర్ సుమిత్రమ్మ ముఖ్య అతిథిగా హాజరై కిశోర బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సుమిత్రమ్మ మాట్లాడుతూ కిశోర దశలో బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, సమతుల ఆహారం, పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, మెన్స్ట్రువల్ హైజీన్‌పై బాలికలు సిగ్గుపడకుండా అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అలాగే బ్యాంకు ఖాతా నిర్వహణ, పొదుపు, విత్‌డ్రా వంటి ఆర్థిక అంశాలపై కూడా బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త సువర్ణ, ఉపాధ్యాయులు శిల్ప తదితరులు పాల్గొని బాలికలకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు చేశారు. టీనేజ్‌లో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై వివరించారు. గ్రామంలోని కిశోర బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.



## కొవ్వూరులో మహిళా భద్రతపై అవగాహన సదస్సు

కొవ్వూరు మహిళల రక్షణ, భద్రతే ధ్యేయంగా స్థానిక ఇందిరమ్మ కాలనీలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిపి విశ్వం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికికొవ్వూరు డివిజన్ డీఎస్పీ దేవకుమార్ హాజరయ్యారు. డీఎస్పీ దేవకుమార్ మహిళలకు మహిళా భద్రతపై పలు సూచనలు తెలియజేశారు మహిళలు, యువతులకు చట్టాలపై, తమ రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత అవగాహన కల్పించారు.
దిశా యాప్ డౌన్‌లోడ్:లి ఆపద సమయంలో మహిళలకు రక్షణ కల్పించే 'దిశా' యాప్ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ప్రతి మహిళా తమ మొబైల్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. చట్టాలపై అవగాహన: మహిళలపై జరుగుతున్న వేధింపులు, అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన వివిధ చట్టాల గురించి డీఎస్పీ వివరించారు. తక్షణ స్పందన:లి కాలనీల్లో ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, కాలనీ మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

### కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

### మహిళా సంఘాల భవనాలకు వెంటనే నిధులు మంజూరు

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

జిల్లా సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయి అధికారులు సమష్టి ఆలోచనలతో, కలిసికట్టుగా పని చేస్తూ జిల్లాను ముందంజలో నిలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రగతి నివేదికపై నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశం స్థానిక రవి మహల్ లో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. మండల, జిల్లా స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారికి తోడుగా ఉంటారని భరోసా ఇచ్చారు. మహిళా సంఘాల భవనాలకు ప్రాధాన్యత:- గ్రామాల్లో మహిళా సంఘాలకు స్వంత భవనాలు లేకపోతే, సంబంధిత ఎంపీడీఓ ద్వారా తగిన ప్రతిపాదనలు పంపించాలని, అలా వచ్చిన ప్రతిపాదనలకు వెంటనే నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటివరకు 370కి పైగా భవనాల ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో ఇప్పటికే 200 మహిళా సంఘ భవనాలకు గ్రౌండింగ్ పూర్తి చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, క్షేత్రస్థాయిలో మహిళల సౌకర్యార్థం రూ.10 లక్షల వ్యయంతో షేడ్స్ నిర్మించుకునే అవకాశం ఉందని, వీటి కోసం కూడా త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 50 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం రూపొందించిన 342 ప్రత్యేక పరికరాలను అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరికరాలను ప్రత్యేకంగా 'అలింకో' కంపెనీ ద్వారా నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ కోరారు. అనంతరం ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.




ముఖ్యంగా సమాజంలో యువతను, విద్యార్థులను పట్టిపీడిస్తున్న గంజాయి లాంటి మాదకద్రవ్యాలను కూకటివేళ్లతో పెకలించి వేయడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగాపనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల నివారణ, మహిళా భద్రత, రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రత్యేక అవగాహన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. పోలీస్ శాఖ తరపున క్షేత్రస్థాయిలో చేపడుతున్న వివిధ సేవా, రక్షణ కార్యక్రమాలను ఎస్పీ నరసింహ కలెక్టర్‌కు వివరించారు కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మరణించిన ఇద్దరు ఉద్యోగుల పిల్లలకు కారుణ్య నియామక ఆర్డర్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి హరిసింగ్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, జడ్పీ సీఈవో శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ, సిపిఓ కిషన్, డి ఎస్ సి డి ఓ దయానందరాణి, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు, సర్పంచులు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పార్క్, భూసేకరణలో రైతులకు 40 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలి

### ఆర్డీవోకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్.

**నీలగిరి వార్త,హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం హుజూర్ నగర్ గ్రామం లోని 1041 సర్వే నంబర్ లో ఫుడ్ పార్క్ నిమిత్తం చేపడుతున్న భూసేకరణలో రైతులకు ఎకరాకు 40 లక్షలు పరిహారము ఇవ్వాలని,భూములను కోల్పోయిన వారికి ఉద్యోగం,రామస్వామి గుట్ట వద్ద ఇల్లు ఇవ్వాలని,రంగారెడ్డి జిల్లాలో ఇచ్చినట్లుగా ఎకరాకు 800 గజాల స్థలం భూ బాధితులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హుజూర్ నగర్ ఆర్డీవో కి తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఫుడ్ పార్కును ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఏర్పాటు చేసి సేకరిస్తున్న 138 ఎకరాల భూమిని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేటాయించాలని,సేకరించిన భూములను కేవలం ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు వినియోగించాలని కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వకూడదని,భూమిని కోల్పోయిన రైతుల్లో ఎవరికైనా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, ఆసక్తి ఉంటే వారికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ భాదిలతో పాటు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు పశ్య పద్మ,కంబాల శ్రీనివాస్ జక్కుల రమేష్,భూ బాధితులు పశ్య అరుణ్,చెన్నగాని వికాస్,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందచేసిన. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 22**

మునగాల: సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అధ్యక్షతన జరిగిన. ప్రజా పాలన బి ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో.మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. పాల్గొని. గ్రామంలో ఉన్న దీర్ఘ కాలిక సమస్యలు. నర్సింహా పురం నుంచి ఆకుపాముల వరకు గుంతల మయంగా ఉన్న రోడ్డు ను బీటీ రోడ్డు గా మార్చాలని. గతంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలకు కేటాయించిన మిగిలిన భూమిని. సర్వే చేయించి ఆక్రమణల నుంచి కాపాడాలని. గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం పేరుతో ఉన్న అన్యాకాంతమైన దేవాలయం భూములు స్వాధీనం చేసుకుని కౌలు ఏర్పాటు చేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలని. గతపదిహేను సంవత్సరాల గా అర్హులైన వారికి. ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని. వినతి పత్రం సమర్పించినట్లు సర్పంచ్ వేమూరిసత్యనారాయణ ఒక ప్రకటనలోతెలిపారు. కార్యక్రమంలో కట్టకొమ్ముగూడెం. గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



## విద్యుత్ శాఖలో కందిబండ వెంకటేశ్వరరావు సేవలు అభినందనీయం.

### ఉత్తమ సేవలతోనే ఉద్యోగికి గుర్తింపు.

### సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 22**

మునగాల:విద్యుత్ శాఖలో నిబద్ధతతో సేవలు అందించిన కందిబండ వెంకటేశ్వరరావు ను ఆదర్శంగా తీసుకొని ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆ సంఘ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏనుగుల శ్రీధర్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి మేడే సందర్భంగా శ్రమ శక్తి అవార్డు అందుకున్న కందిబండ వెంకటేశ్వరరావును హుజూర్నగర్ 327 యూనియన్, ఆవోప సూర్యాపేట జిల్లా సంఘం ఆధ్వర్యంలో వారికి ఘనంగా ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యుత్ రంగ కార్మికుల సంక్షేమానికి, విధుల్లో ఆయన అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించడం గర్వకారణమన్నారు. ఆయన ఎక్కడ పని చేసినా ఆయన చేసిన సేవలు ద్వారా అక్కడి ప్రజలందరి మన్ననలు పొందాలని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారి దంపతులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఎర్నెని వెంకటరత్నం బాబు, ఆవోపా వ్యవస్థాపక అధ్యక్షులు గొళ్ళ చంద్రయ్య, రాష్ట్ర బాధ్యులు ఐలయ్య, నాగయ్య, 327 హుజూర్నగర్ అధ్యక్షులు సురేష్, అవోపా జిల్లాప్రధాన కార్యదర్శి దేవరశెట్టి జనార్ధన్, ఉపాధ్యక్షులు చెన్నకేశవరావు, అధ్యక్షులు ఇమ్మడి రమేష్, డి ఈ వెంకట కృష్ణయ్య, ఏడీఈలు రమణా నాయక్, వెంకన్న, అవోపా కోదాడ ప్రధానకార్యదర్శి చారుగండ్ల రాజశేఖర్,మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, మధుసూదన్, పందిరి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# నాలా పేరుతో భారీ గుంతలు కాలనీ కీ భవిష్యత్ లో ప్రమాదకరం.. బిజెపి నిరసన కార్యక్రమం..

**మియాపూర్ నీలగిరి వార్త..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని వీడియో కాలనీలో ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, స్థానికుల అభిప్రాయాలను పూర్తిగా పక్కనపెట్టి నాలా పనుల పేరుతో భారీ గుంతలు తవ్వడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. కమిషన్ల కోసం చేపడుతున్న ఈ పనుల వల్ల కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నాయకత్వం రవికుమార్ యాదవ్ ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులతో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, బీజేపీ సీనియర్ నాయకులు సమ్మెట ప్రసాద్ తో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. నాలా పనుల వల్ల కాలనీ ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రజలకు ఇబ్బందులు భవిష్యత్ లో ప్రమాదాలు మాత్రమే ఎదురవుతాయని నాయకులు అధికారులను నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను తీసుకోకుండా, సరైన భద్రతా చర్యలు పాటించకుండా పనులు చేపట్టడం పూర్తిగా నిర్లక్ష్యపూరిత చర్య అని మండిపడ్డారు.

ఈ సమస్యను త్వరలోనే భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు రవికుమార్ యాదవ్ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించిన తర్వాతే పనులపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులతో జరిగిన చర్చల అనంతరం నాలా పనులను తాత్కాలికంగా నిలిపివేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు పెద్ద



ఎత్తున పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పై గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏఈ కి వినతి పత్రం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

నడిగడ్డ తండా విద్యుత్ సమస్య పరిష్కారం కోసంగిరిజన సంక్షేమ సంఘం నాయకులు హైదర్ నగర్ ఏ ఈ మాధురి కి వినతి పత్రం సమర్పించారు. నడిగడ్డ తండాలో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు చాలా వరకు శిథిలావస్థకు చేరి వంగిపోయి ఉన్నాయి. వర్షాకాలంలో ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటి స్థానంలో వెంటనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలనీ ,అలాగే కొన్ని విద్యుత్ స్తంభాలు నివాస గృహాల లోపల ఉన్నాయి. దీనివల్ల ఇంటి నిర్మాణాలకు, ప్రజలకు ఇబ్బందిగా ఉంటుంది . ఆ స్తంభాలను తొలగించి రోడ్డు పక్కన, లైన్‌లోకి మార్చాలని,తండాలో కొన్ని ఇండ్లకు ఇప్పటికీ విద్యుత్ మీటర్లు లేవు. అర్హులైన వారికి వెంటనే కొత్త మీటర్లు మంజూరు చేసి ఇంటికి ఇంటికి విద్యుత్ సరఫరా కల్పించాలని స్వయంగా పరిశీలించి, తండాలో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. సానుకూలంగా స్పందించి పై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నడిగడ్డ తాండ అధ్యక్షులు సభవత్ హన్మ నాయక్, గౌరవ అధ్యక్షులు యం రెడ్యానాయక్,కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, ఉపాధ్యక్షులు నాయిని రత్నకుమార్,సభ్యులు కాట్రావత్ శంకర్ నాయక్, అంగోత్ మోతిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# హర్ష ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు







**వనస్థలిపురం నీలగిరి వార్త:**

గుర్రంగూడలోని హర్ష ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత, వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. నిర్వాహకులు వై. మోహిని రెడ్డి, వై. శివారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆశ్రమంలో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధులతో కలిసి భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పెద్దలు తమ శారీరక బాధలను సైతం మరచిపోయి ఎంతో ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ గడిపారు. అనంతరం వారికి చికెన్ బిర్యానీ, చికెన్ కర్రీ, పన్నీర్ వంటి రుచికరమైన వంటకాలతో కమ్మని విందు భోజనం అందించారు. ఇదే వేదికపై ఆశ్రమ సిబ్బంది చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తిస్తూ నిర్వాహకులు వారికి నూతన వస్త్రాలు బహూకరించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు వై. మోహిని రెడ్డి మాట్లాడుతూ... వృద్ధులకు సేవ చేయడాన్ని తాను దేవుడిచ్చిన గొప్ప వరంగా భావిస్తానని, ఇదొక వ్యాపారం కాదని, అతి పెద్ద ఉమ్మడి కుటుంబమని ఉద్వేగానికి గురయ్యారు. తన భర్త శివారెడ్డి పూర్తి సహకారం, సిబ్బంది అంకితభావం, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి వైద్య పర్యవేక్షణ వల్లే ఈ ఆశ్రమం ఇంత విజయవంతంగా నడుస్తోందని ఆమె తెలిపారు. కుటుంబాలకు దూరమై బాధలో ఉన్నవారికి భరోసా కల్పిస్తూ, ఈ ఆశ్రమాన్ని హాస్పిటల్‌లా కాకుండా సొంత ఇల్లులా ప్రశాంతంగా ఉంచడమే తమ లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ ఆప్యాయతకు ముగ్ధులైన ఆశ్రమవాసులు మోహిని రెడ్డిని కేవలం ఓనర్‌లా కాకుండా దేవుడు పంపిన సొంత కూతురిగా అభివర్ణిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. ఇక్కడికి వచ్చాక తమ ఒంటరితనం దూరమైందని, సిస్టర్లు తమను కంటికి రెప్పలా చూసుకుంటూ సమయానికి మందులు, భోజనం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను మనసారా దీవించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బ్రాంచ్ సిబ్బందితో పాటు టి. కృష్ణారెడ్డి, డాక్టర్ ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అన్న నానుడికి నిలువుటద్దంగా నిలుస్తూ వృద్ధుల పెదాలపై చిరునవ్వులు పూయిస్తున్న ఈ ఆశ్రమం, భవిష్యత్తులో ఇలాంటి వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని అక్కడి వారంతా ఆకాంక్షించారు. (సంప్రదించాల్సిన నంబర్లు: 9550200583, 8309281432).

# హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ప్రసిద్ధ పెద్దమ్మ తల్లి దేవాలయంలో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి గారు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని కార్యకర్తలతో కలిసి కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి గారు ఈ రోజు పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా గారు పాల్గొని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల సమయంలో జూబ్లీహిల్స్ ఇన్‌చార్జిగా పనిచేసిన సందర్భాలను కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి గారితో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. దేశ ప్రజల సంక్షేమం దేశాభివృద్ధి రాష్ట్ర అభివృద్ధి మరియు సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్లు బండారు దత్తాత్రేయ గారు, సి హెచ్ విద్యాసాగర్ రావు గారు, ఎంపీ ఈటల రాజేందర్ గారు, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి గారు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు, ఎమ్మెల్సీ కొమరయ్య గారు మరియు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా సాయి ప్రింటర్ గడ్డం ఆంజనేయులు దంపతుల వివాహ దినోత్సవం

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ మే 22:**

స్థానిక సాయి ప్రింటర్ అధినేత గడ్డం ఆంజనేయులు దంపతుల వివాహ దినోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రముఖులు తరలివచ్చి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందే సురేష్, ప్రముఖ సామాజిక కార్యకర్త నీల రవీందర్, ఫరూక్నగర్ ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.?వారితో పాటు ఫరూఖ్‌నగర్ ఆర్యవైశ్య సంఘం మండల మాజీ అధ్యక్షులు హన్మరి మురళీధర్, మండల ప్రధాన కార్యదర్శి బండారి శంకర్, కోశాధికారి గజవాడ యశ్వంత్ రాజ్, మెంబర్షిప్ కమిటీ జిల్లా చైర్మన్ మల్పెద్ది శ్రీనివాసులు, మరియు ప్రముఖ ఉపాధ్యాయులు భీమ్‌శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఆంజనేయులు దంపతులను శాలువాతో సత్కరించి, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.?ఈ వేడుకలో ఆర్యవైశ్య ప్రముఖులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.



# పాలిచ్చే గోవులకు పసుపు కుంకుమ..

## అధిక జేష్ఠ మాసం సందర్భంగా గోమాతకు వాయినాలు..

## శ్రీ వాసవి కన్యకాంబ కిట్టి మిత్రబృందం ఆధ్వర్యంలో కార్యక్రమం..

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

గోమాతను అత్యంత పవిత్రంగా భావించే హిందూ సంప్రదాయంలో రావమ్మా.. మహాలక్ష్మి రావమ్మా ..అంటూ గోమాతను ఆహ్వానించారు. పసుపు కుంకుమలతో వాయనాలు ఇచ్చి ఆశీస్సులు అందుకున్నారు. శ్రీ వాసవి కన్యకాంబ కిట్టి మిత్ర బృందం ఆధ్వర్యంలో అధిక జేష్ఠ మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 50 మంది మహిళలు 33 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి నైవేద్యంగా అందించారు. కిట్టి మిత్రబృందం సభ్యులు సరాపు అనంతలక్ష్మి, పెండ్యాల సరస్వతి, రేచింతల పద్మ, కలువ భాగ్యలక్ష్మి, గుంత ఉమాదేవి, కుప్ప పద్మావతి, గుడిపల్లి లక్ష్మి, పలపట్ల సువర్ణ, పలపట్ల మేఘమాల, కొంచెం జ్యోతి, లష్కర్ రోహిణి, గందె శశికళ, గందే సునీత, కొత్త సంధ్య, గుడిపల్లి అరుణ, ఆకుల విజయలక్ష్మి, ఉప్పల జమున, మలి పెద్ది మాధవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..



# హయత్‌నగర్‌లో ఘనంగా 'చాయ్ డిపో' ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన హయత్‌నగర్ కాంగ్రెస్ మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ సల్మాన్

**హయత్‌నగర్ నీలగిరి వార్త :**

హయత్‌నగర్ బస్ డిపో సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'చాయ్ డిపో' సాంప్రదాయ భారతీయ టీ స్టాల్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హయత్‌నగర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ మహమ్మద్ సల్మాన్ విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక యువత ఇటువంటి వినూత్నమైన వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టడం అభినందనీయమని, 'చాయ్ డిపో' నిర్వాహకులకు తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. రుచికరమైన, నాణ్యమైన చాయ్‌ను అందిస్తూ ఈ సంస్థ ప్రజల ఆదరణ చూరగొనాలని ఆయన ఆకాంక్షించారు. వారు వ్యాపార రంగంలో మరింత ఎదిగి మరిన్ని బ్రాంచీలు ప్రారంభించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మహమ్మద్ సల్మాన్ ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. చాయ్ డిపో నిర్వాహకులు శివ, రఫి మాట్లాడుతూ.. చాయ్ ప్రియుల అభిరుచులకు అనుగుణంగా, ఎంతో పరిశుభ్రమైన వాతావరణంలో, సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేకమైన రుచులతో కూడిన టీలను మరియు స్నాక్స్ ఇక్కడ అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. తమ మొదటి ప్రయత్నాన్ని ఆశీర్వదించడానికి తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రముఖులు, యువకులు మరియు నిర్వాహకుల స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రహదారులపై 'ఇసుక' ముప్పేట ప్రమాదం: ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం!





**తాళ్లపూడి మండలంలో అధ్వానంగా మారిన రోడ్లు**

**లారీల నుండి జారుతున్న ఇసుకతో ద్విచక్ర వాహనదారుల విలవిల**

**పట్టించుకోని అధికారులు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

**కొవ్వూరు నీలగిరి వద్ద ప్రతినిధి**

తాళ్లపూడి మండలంలో ఇసుక రవాణా వాహనాల కారణంగా రహదారులు మృత్యుకూపాలుగా మారుతున్నాయి. "అదమరిచినా.. కన్నుమూసినా.. ప్రమాదం కొని తెచ్చుకున్నట్లే" అన్న చందంగా ఇక్కడి రోడ్ల పరిస్థితి తయారైంది. గోదావరి తీర ప్రాంతమైన వేగేశ్వరపురం నుండి తాడిపూడి వరకు గల ఏటిగట్టు రహదారులతో పాటు, ఇసుక స్టాక్ పాయింట్ల కోసం ఏర్పాటు చేసిన పైడిమెట్ట, ప్రక్కిలంక గ్రామాల ఆర్ అండ్ బీ రోడ్లన్నీ ప్రస్తుతం ఇసుక దిబ్బలను తలపిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులకు నరకప్రాయంఈ మార్గాల గుండా నిత్యం వందలాది ఇసుక లారీలు ప్రయాణిస్తుంటాయి. అయితే, లారీల నుండి ఇసుక కిందకు జారి రోడ్డుపై పేరుకుపోతోంది. దీనివల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బైక్‌లపై వెళ్లేటప్పుడు టైర్లు స్కిడ్ అయ్యి కిందపడిపోతున్నారు. గడిచిన కొద్ది రోజుల్లోనే ఇసుక కారణంగా ఎన్నో ప్రమాదాలు జరిగాయి. ఎంతోమంది వాహనదారులు చేతులు, కాళ్లు విరగ్గొట్టుకుని ఆసుపత్రుల పాలయ్యారు.ప్రజల ఆవేదన: యేటిగట్టు దారిలోనైనా, పైడిమెట్ట దారిలోనైనా కాస్త ఏమరపాటుగా ఉన్నా.. కన్నుమూసి తెరిచేలోపే ప్రమాదం జరిగిపోతోంది. రోడ్డుపై ఎక్కడ చూసినా ఇసుకే కనిపిస్తోంది" అని స్థానికులు వా పో తు న్నా రు . అ ధి కా రు లు స్పందించాలినిత్యం ప్రమాదాలకు నిలవుగా మారుతున్న ఈ రహదారులపై పేరుకుపోయిన ఇసుకను వెంటనే తొలగించాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. అలాగే, లారీల నుండి ఇసుక కింద పడకుండా నిబంధనలు కఠినతరం చేయాలని, ప్రమాదాల నివారణకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో 77 అర్జీల స్వీకరణ







**- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

**- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని కొవ్వూరు, తాళ్లపూడి, చాగల్లు మండలాలకు చెందిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ కోసం ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు.శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, ఇతర జిల్లా అధికారులతో కలిసి అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా మొత్తం 77 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్త అర్జీలతో పాటు గతంలో జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఇచ్చిన వినతులు కూడా వచ్చాయని తెలిపారు. గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సిన సమస్యల కోసం ప్రజలు నేరుగా కలెక్టరేట్‌కు రావడం జరుగుతోందన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించి స్పందిస్తే 100 శాతం వరకు అర్జీల పరిష్కారానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.భూ సమస్యల విషయంలో రికార్డుల స్థితి, సమస్య పరిష్కార అవకాశాలపై అక్కడికక్కడే స్పష్టత ఇస్తే ప్రజలకు అవగాహన పెరుగుతుందని తెలిపారు. సమస్యలపై సరైన వివరణ ఇవ్వడం వల్ల ప్రజలు అనవసరంగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రజలు మరియు అధికారులు పరస్పర అవగాహనతో వ్యవహరిస్తే అర్జీల సంఖ్య కూడా తగ్గే అవకాశముందని పేర్కొన్నారు. సోమవారం, బుధవారం రోజుల్లో ప్రజలు నేరుగా కలెక్టర్‌ను కలవవచ్చని, మిగిలిన రోజుల్లో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని సూచించారు. పంచాయతీ, రెవెన్యూ తదితర సమస్యలపై గ్రామస్థాయిలో పరిశీలన చేసి ప్రజలకు స్పష్టత ఇవ్వడం ద్వారా సమస్య పరిష్కార మార్గం చూపవచ్చన్నారు.ఒక గ్రామాన్ని పలుమార్లు సందర్శించడం ద్వారా అక్కడి సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకుని పరిష్కారం చూపడం సాధ్యమవుతుందని తెలిపారు. అర్జీలపై మార్గదర్శకాల ప్రకారం పరిష్కారం సాధ్యమా కాదా అన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వారం వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి అర్జీపై నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి తగిన ఎండార్స్‌మెంట్ ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు కూడా తమ వంతు సహకారం అందిస్తారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "ఒక నెల -- ఒక నియోజకవర్గం" కాన్సెప్ట్‌లో భాగంగా తొలిసారిగా కొవ్వూరు నియోజకవర్గంలో ఈ ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవో సహా జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు.జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ప్రతి సోమవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో పరిష్కారం కాకుండానే పరిష్కారం అయినట్లు సంతకాలు తీసుకుంటున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నియోజకవర్గ స్థాయిలోనే ప్రజల సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని పేర్కొన్నారు.నియోజకవర్గంలో నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలకు స్పష్టమైన పరిష్కారం లేదా సమస్య స్థితిగతులపై పూర్తి అవగాహన కల్పించవచ్చన్నారు. జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ఫిర్యాదులు లేని గ్రామాల లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించిన అర్జీలను ఈ వారంలోనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిష్కారం కాని అంశాలపై సంబంధిత అర్జీదారులను పిలిచి కారణాలు వివరించాలని సూచించారు.

మార్గదర్శకాలు మరియు కాలపరిమితి ప్రకారం అర్జీలను పరిష్కరించి ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే ఆనందరావు తాసిల్దారులు డి దుర్గాప్రసాద్ , లక్ష్మీ లావణ్య, ఎం మేరికమ్మ , జిల్లా అధికారులు, నియోజకవర్గం పరిధిలోని మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొన్ని అర్జీలు:

పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కొవ్వూరు మండలం వేములూరుకు చెందిన పీవీవీ సత్యనారాయణ తన పంట పొలం మీదుగా విద్యుత్ వైర్లు వెళ్లడం వల్ల పొలంలో పని చేసే కూలీలకు ప్రమాదం ఏర్పడుతోందని, లైన్‌మ్యాన్ ఇబ్బందులు కలిగిస్తున్నారని, రహదారి పేరుతో పంటను పాడుచేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని ఎలక్ట్రికల్ డీఈను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. వేములూరుకు చెందిన పి . పుల్లారావు గతంలో కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో రెండు అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని వివరించారు. సమస్య వివరాలు తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సంబంధిత ఎంపీడీవోకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొవ్వూరుకు చెందిన కర్రీ శివశంకర్ తన కుమార్తె కర్రీ గుణదీపిక (11 సంవత్సరాలు) దివ్యాంగురాలిగా ప్రస్తుతం రూ. 6 వేల పెన్షన్ పొందుతోందని, దానిని రూ. 15 వేలకు పెంచాలని కోరారు. దీనిపై మెడికల్ అధికారులతో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కొవ్వూరు సత్యవతి నగర్‌కు చెందిన వై. ఆనందం తమ కాలనీలో పక్కా రోడ్లు, మురుగునీటి కాలువల సమస్య పరిష్కారం కోరుతూ అర్జీ సమర్పించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కొవ్వూరు మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. కొవ్వూరు తోగుమ్మికి చెందిన మద్దినాల శోభన్ బాబు తమ గ్రామంలోని ఆర్అండ్‌బీ రోడ్డును ఆబోతు రాజేష్ ఆక్రమించి నిర్మాణం చేపట్టడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే రెండు సార్లు పీజీఆర్ఎస్‌లో అర్జీలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

# ఇసుక ర్యాంపు వల్ల భక్తులకు తీవ్ర ఇబ్బందులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గంలోని వాడపల్లి నుండి తాడిపూడి వరకు ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ల అక్రమామ సక్రమమా అని , కొవ్వూరు మండలం కుమారదేవం గండి పోచమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న ఇసుక ర్యాంపు వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ అన్నారు కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరికి శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొవ్వూరు మండలం కుమారదేవం గ్రామంలోని ప్రసిద్ధ గండి పోచమ్మ గుడి ఎదురుగా ఉన్న ఇసుక ర్యాంప్ వల్ల ఆలయానికి వచ్చే భక్తులు మొక్కులు చెల్లించుకుని వంట చేసుకుంటుంటే ఆహార పదార్థాల్లో ఇసుకపడే భక్తులకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వాడపల్లి నుండి తాడిపూడి వరకు ప్రభుత్వ భూముల్లో ఏర్పాటు చేసిన ఈ ఇసుక స్టాక్ పాయింట్లు అసలు సక్రమమైనవేనా లేక అక్రమంగా నిర్వహిస్తున్నారా అనే కోణంలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో ఇసుక లారీల రాకపోకల వల్ల రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోయాయని యాక్సిడెంట్ వల్ల ఆరుగురు చనిపోయారని రోడ్డుపక్క ఇసుక పడడం వల్ల వాహనదారులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని భక్తుల సౌకర్యార్థం, ప్రజల ప్రాణాల రక్షణ కోసం కలెక్టర్ కీర్తి చేకూరి వెంటనే స్పందించి, ఈ ఇసుక స్టాక్ పాయింట్లపై తగిన విచారణ జరిపించి తక్షణ చర్యలు తీసుకోవాలని తోట రామకృష్ణ ఈ వినతిపత్రం ద్వారా కోరారు.



# అంగన్వాడీ సెంటర్ లలో కిషోర్ వికాసం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి ఐ.సి.డి.ఎస్ శాఖ అద్వర్యం లో ప్రతి సచివాలయం పరిధి లో అంగన్వాడీ సెంటర్ల వద్ద చిన్న పిల్లలకు కిషోర్ వికాశం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య దశ నుండే ఆర్థిక నిర్వహణ, బ్యాంకు ఖాతా పొదుపు మరియు సేవింగ్ అలవాట్లు గురించి అవగాహన కల్పిస్తూ కార్య క్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగానే తాళ్లపూడి మండలం లోని తాళ్లపూడి సెక్టార్ లోని పైడిమెట్ట, గజ్జరం, అన్నదేవరపేట, రాగోలపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాలను చేపట్టామని అంగన్వాడీ టీచర్లు తెలిపారు.



# శ్రీ రాఘవేంద్ర మఠం లో బంగారు పల్లకి సేవ.

**మంత్రాలయం, మే 22 నీలగిరి వార్త**

మంత్రాలయంపవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన సుప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం లో శుక్రవారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దివాన్ శ్రీనాథ్ ఆచార్, బృందావనం అర్చకులు వేదవ్యాస స్వామి,సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్ ఆధ్వర్యంలో మృత్తికా బృందావనాన్ని బంగారు పల్లకి లో ఉంచి అశేష జనవాహిని నడుమ, భాజా భజంత్రీల నడుమ, మంగళ వాయిద్యాల నడుమ, నమో రాఘవేంద్ర నామస్మరణతో శ్రీ మఠం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఘనంగా ఊరేగించారు. ప్రవచన మండపంలో బంగారు పల్లకి సేవ చేయించిన భక్తుల పేరు,గోత్ర నామాల పై సంకల్ప పూజలు నిర్వహించారు.సేవ చేయించిన భక్తులకు విశేష దర్శన భాగ్యం కల్పించారు.వీరికి శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామీజి వారు శేష వస్త్రం, పుష్ప,ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పీఆర్వో పురాణిక్ అనంత స్వామి,ధార్మిక అధికారి శ్రీపతి స్వామి,శ్రీ మఠం సెక్యూరిటీ ఇంచార్జీ రమేష్ స్వామి, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలపై కలెక్టర్ కు తోట రామకృష్ణ ఫిర్యాదు



**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగిన నియోజకవర్గ స్థాయి పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో పలు అంశాలపై ఫిర్యాదులు ను జిల్లా కలెక్టర్ దృష్టి కి తెచ్చినట్లు వైసిపి నాయకులు తోట రామకృష్ణ తెలిపారు. తాళ్లపూడి మండలంపెద్దేవం గ్రామ పంచాయితీ పరిధిలో గతములో వితంతువులు మరియు వికలాంగుల వృద్ధులు లకు పింఛనుల మంజూరు కై ఆన్ లైన్ చేసిన వారకి నేటి వరకు పింఛన్ రాలేదని, పెద్దేవం గ్రామంలో 50 గేదెలు అంతు చిక్కని వ్యాధి చనిపోవడం జరిగిందని వారికి కూడా నష్ట పరిహారం అందిస్తామని ప్రకటించి నేటికీ ఇవ్వలేదని, నియోజకవర్గం యేటి గట్టు మీద విచ్చలవిడిగా ఇసుకను డిచ్చింగ్ మిషన్ ద్వారా తరలించడం జరుగుతుందనీ దీని వల్ల ప్రమాదాలు జరిగి చాలా మంది చనిపోవడం జరిగింది అలాగే గట్టు పక్కన ఇసుక గుట్టలు పెట్టడం వల్ల ప్రజలకు ప్రమాదం కల్గనుందని, తక్షణమే వీటిపై చర్యలు తీసుకోవాలని, పెద్దేవం మాజీ ఉప సర్పంచ్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు రాజానగరం నియోజవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ కోరినట్లు తెలిపారు.

# చందుర్తి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొట్టే ప్రభాకర్ కు చిరు సన్మానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

చింతపంటి రామస్వామి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా శుభాకాంక్షలు తెలిపారు అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో సన్మానం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలోని అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన గొట్టే ప్రభాకర్ కు చిరు సన్మానం చేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు మరియు మాజీ అధ్యక్షులు చింతపంటి రామస్వామికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా నియామకం అయినందున శుభాకాంక్షలు తెలిపారు ఇచ్చట అనంతపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సలేంద్ర అనిల్ ఐతం శ్రీనివాస్ గసికంటీ రాజు బుర్ర రవి సలేంద్ర రాజయ్య బాలయ్య మల్లయ్య మల్లేశం తదితరులు పాల్గొన్నారు



# నాగర్ కర్నూలు జిల్లా...అచ్చంపేట మండలం నడింపల్లిలో పిడుగుపాటు ఘటన

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త మే 22**

భారీ వర్షం సమయంలో మూడు పశువులు మృతి రైతు బుద్ధుల శేఖర్‌కు చెందిన పశువులపై పిడుగు పొలంలో కట్టేసి ఉంచగా చోటుచేసుకున్న విషాదం మృతి చెందిన వాటిలో కాడెద్దులు కూడా ఉన్నట్లు సమాచారం కాడెద్దులపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు పిడుగుపాటుతో సుమారు రూ.2 లక్షల నష్టం అంచనా జీవనాధారం కోల్పోయి రైతు కుటుంబం ఆవేదన ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని బాధితుల విజ్ఞప్తి గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి



# ఉలవపాడులో ఉపాధి హామీ పనుల పరిశీలన

## చెరువుల పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు

**ఉలవపాడు, మే 22 నీలగిరి వార్త**

ప్రకాశం జిల్లా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ జి. జోసఫ్ కుమార్ ఉలవపాడు మండలంలోని కరేడు, రామాయపట్నం గ్రామ పంచాయతీలలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా "జలహారతి" కార్యక్రమం కింద చేపడుతున్న కమ్యూనిటీ వాటర్ హార్వెస్టింగ్ చెరువు పునరుద్ధరణ, పశువుల చెరువు పూడికతీత పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. చెరువుల పునరుద్ధరణ, పూడికతీత పనులు గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెరుగుదలకు, వర్షపు నీటి సంరక్షణకు, వ్యవసాయ అవసరాలకు, పశువుల తాగునీటి అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని తెలిపారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పనులను సమయానికి పూర్తి చేయడం ద్వారా గ్రామీణ ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో శ్రామికులకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వం నిర్ణయించిన వేజ్ రేట్ ప్రకారం కూలీలకు చెల్లింపులు సకాలంలో జరగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహణ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని సత్య గార్డెన్‌లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమీక్ష సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మి కాంతారావు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, భవిష్యత్ కార్యాచరణపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను కేంద్రబిందువుగా తీసుకొని పారదర్శక పరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు నేరుగా చేరే విధంగా అధికారులు పని చేయాలని సూచిచారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కేవలం సమీక్ష సమావేశాలకు పరిమితం కాకుండా గ్రామాలు, పట్టణాల్లో కనిపించే మార్పుగా మారాలని అన్నారు. ప్రతి శాఖకు ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించిందని, వాటి అమలులో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చివరి వ్యక్తికి చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని, ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా వాటికి త్వరితగతిన పరిష్కారం చూపాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, తాగునీరు, రోడ్లు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా స్థాయిలో మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే బాధ్యత ప్రతి అధికారిపై ఉందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశగా ఉండాలని, సమయపాలనతో పనులు పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తే ప్రజలకు మెరుగైన ఫలితాలు అందుతాయని తెలిపారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ,నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ పథకాలను అందరికీ చేరవేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి నగదు, విదేశీ కరెన్సీ, మొబైల్ ఫోన్లు మరియు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. తేదీ 19.05.2026 న అర్ధరాత్రి 00:30 గంటలకు మోతే గ్రామం, లింగంపేట్ మండలానికి చెందిన ఫిర్యాదుదారు గుండ్రెడ్డి రాజు రెడ్డి ఏ రాజు, వయస్సు 24 సంవత్సరాలు, ప్రైవేట్ ఉద్యోగి, కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌కు హాజరై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, తేదీ 18.05.2026 సాయంత్రం తన బంధువు రంజిత్‌తో కలిసి రాజీవ్ నగర్ కాలనీ, రేణుక ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో ఉండగా, రాత్రి 8 గంటల సమయంలో ఐదుగురు వ్యక్తులు వారిని అడ్డగించి బెదిరించి దాడి చేసి, ఫిర్యాదుదారు వద్ద ఉన్న రూ.4,000/- నగదు, ఆధార్ కార్డు మరియు అతని బంధువు వద్ద ఉన్న 300 దుబాయ్ దిర్హామ్స్ దోచుకొని, అదనంగా ఫిర్యాదుదారుని మొబైల్ ద్వారా నవి ఆప్ ద్వారా రూ.1,000/- ను బలవంతంగా యూపీఐ ఖాతాకు బదిలీ చేయించినట్లు తెలిపారు. పై ఫిర్యాదు మేరకు కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 409/2026 గా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సమయంలో సీసీ ఫుటేజీలు, సాక్షుల వాంగ్మూలాలు మరియు సాంకేతిక ఆధారాల ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించారు. తేదీ 21.05.2026 న విశ్వసనీయ సమాచారం మేరకు రాజీవ్ నగర్‌లోని డీలక్స్ బేకరీ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, వారు 1. ే ష క సల్మాన్, 2. మహ్మద్ మొయిజ్, 3. బొంది లోకేష్, 4. ే ష క షానవాజ్ మరియు 5. ఒక బాల నేరస్తుడు (జజూ) మహ్మద్ మజిత్‌గా గుర్తించారు. విచారణలో నిందితులు తాము సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లే వ్యక్తులను లక్ష్యంగా చేసుకొని బెదిరింపులు, దాడులు చేసి దోపిడీలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. దోచుకున్న 300 దుబాయ్ దిర్హామ్స్‌ను కామారెడ్డి పట్టణంలోని మదన్‌లాల్ ఎలక్ట్రానిక్స్ దుకాణంలో మార్చుకొని వచ్చిన మొత్తాన్ని పరస్పరం పంచుకున్నట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి మొత్తం రూ.8,300/- నగదు, ఒక ఐఫోన్ 15 మొబైల్, ఒక రాజూ మొబైల్, ఒక ఎం ఐ యు ఐ మొబైల్, ఒక శాంసంగ్ మొబైల్ ఫోన్, బాధితుడి ఆధార్ కార్డు, పర్స్ మరియు టూ23ఖీ6835 నంబర్ గల హోండా యాక్టివా స్కూటర్‌ను పోలీసులు



స్వాధీనం చేసుకున్నారు. అదనంగా 300 దుబాయ్ దిర్హామ్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులు నిరుద్యోగం, తక్కువ ఆదాయం మరియు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గుంపుగా ఏర్పడి నేరాలకు పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టు చేసిన నిందితులను రిమాండ్‌కు తరలించగా, బాల నేరస్తుడిని జువెనైల్ న్యాయ ప్రక్రియ ప్రకారం హాజరుపరచడం జరిగింది. ఈ కేసును వేగంగా ఛేదించిన కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మరియు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:రాత్రి వేళల్లో ఒంటరిగా నిర్జన ప్రదేశాల్లో తిరగవద్దు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. మొబైల్ ఫోన్‌లలో అన్యులకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఒత్తిడి చేసిన సందర్భాల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలి. యువత తప్పుడు మార్గాల్లో సులభ డబ్బు కోసం నేరాలకు పాల్పడకుండా తల్లిదండ్రులు మరియు సమాజం అప్రమత్తంగా ఉండాలి.

# సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## తొలిసారిగా ఇరిగేషన్ క్యాలెండర్ - నరసరావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మే 22 నీలగిరి వార్త :**

పల్నాడు జిల్లాలో సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా విడుదల చేసిన ఇరిగేషన్ క్యాలెండర్ లో వరికపుడిశల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్,బొల్లపల్లి రిజర్వాయర్ పనులు ప్రాధాన్యత కలిగి ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులకు స్పష్టమైన ఇరిగేషన్ క్యాలెండర్ రూపొందించి, పోలవరం సహా అన్ని ప్రాజెక్టులను కచ్చితమైన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో పల్నాడు జిల్లా రైతుల దశాబ్దాల కల వరికపుడిశల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ప్రధాన స్థానంలో ఉందన్నారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి, ఉప్పలపాడు, గొట్టిపల్ల, శ్రీగిరిపాడు, బోదిలవీడు, గంగాలకుంట వంటి గ్రామాలకు 24,900 ఎకరాలకు సాగునీరు అందించనుంది. రెండవ దశలో వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి, గురజాల, బొల్లాపల్లి మండలాలకు 1,04,654 ఎకరాలకు సాగునీరు అందించనుంది. మొత్తం 1,29,554 ఎకరాల ఆయకట్టు కలిగి 1.57 టీఎంసీల సామర్థ్యం కలిగింది. మొదటి దశలో సుమారు రూ.340 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే సాగునీటితో పాటు, లక్షలాదిమంది ప్రజలకు త్రాగునీరు కూడా అందుతుందన్నారు. అలాగే బొల్లాపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు కార్యరూపం దాల్చనున్నట్లు తెలిపారు. ఇది పోలవరం-బనకచర్ల లింకేజ్ ప్రాజెక్టులో భాగంగా ప్రతిపాదించబడిన భారీ రిజర్వాయర్. ఇక్కడ సుమారు 152 టీఎంసీల సామర్థ్యం ఉండేలా నిర్మాణం చేపట్టనున్నారు. గోదావరి వరద నీటిని పోలవరం నుంచి బొల్లాపల్లి



రిజర్వాయర్‌కు ఎత్తి, అక్కడ నుంచి రాయలసీమ ప్రాంతాలకు అందించే కీలకమైన లింక్‌గా ఇది ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్టు పల్నాడు జిల్లాలోని బొల్లాపల్లి ప్రాంతంలోని కొండల మధ్య నిర్మించబడనుంది. గతంలో ఈ ప్రాజెక్టులు రాజకీయ లాభాల కోసం మాత్రమే ప్రకటించబడి దశాబ్దాలుగా ఆలస్యమయ్యాయి. కానీ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పుడు కచ్చితమైన గడువులు, నిధులు, టెక్నాలజీతో పనులు వేగంగా ముందుకు సాగుతాయి. పల్నాడు రైతులు సకాలంలో సాగునీరు పొంది, ఆర్థికంగా బలపడతారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు వివరించారు. ఈ ఇరిగేషన్ క్యాలెండర్ అమలు ద్వారా పల్నాడు జిల్లా సహా రాష్ట్రమంతా సాగునీటి విప్లవం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# పెన్షన్ మహిళలకు ఉచితంగా చీరల పంపిణీ.





## క్రీ.శే.నలివెల హనుమంతు, క్రీ శే నలివెల సహజ జ్ఞాపకార్థం. నలివేల జయ - రవీందర్ దంపతుల ఆధ్వర్యంలో.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త


కిలా వరంగల్ తూర్పుకోట వాస్తవ్యులు నలివెల రవీందర్ జయ దంపతుల ఆధ్వర్యంలో తూర్పు కోట పోచమ్మ దేవాలయ ఆవరణంలో వారి నాన్న క్రీ.శే నలివేల అనుమంతు కూతురు క్రీ.శే నలివెల సహజ జ్ఞాపకార్థం తూర్పుకోటలోని పెన్షన్ తీసుకునే వృద్ధాప్య మహిళలు, వితంతు మహిళలు,ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, వికలాంగ మహిళలు తదితర మహిళలకు సుమారు 800 మందికి ఉచితంగా పట్టుచీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక 37వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ రవీందర్ జయ కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని పెన్షన్ మహిళలందరికీ చీరలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ తదితరులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి నలివెల రవీందర్ జయ దంపతులు మా ప్రాంతంలో దేవాలయాలు చింతల్ మైసమ్మ దేవాలయం, తూర్పు కోట నాగమయ్య దేవాలయం, హనుమాన్ దేవాలయం, పోచమ్మ దేవాలయం తదితర ఆలయాలకు కొన్ని లక్షల రూపాయలతో రేకుల షెడ్ల నిర్మాణాలు చేపించారని అలాగే హిందూ స్మశాన వాటిక తూర్పుకోటకు మూడు లక్షలతో బర్నింగ్ ప్లాట్ఫారం గేట్లు చేయించాలని అలాగే నేడు సుమారు 800 మంది పెన్షన్ మహిళలకు మంచి విలువైన పట్టు చీరలు అందించడం వారి గొప్ప మనసుకు ఉదాహరణ అని అడగకముందే పుట్టిన ఊరికి ఏదో రూపంలో సహాయం చేయాలని వారి నాన్న, కూతురు లా జ్ఞాపకార్థం లక్షల రూపాయలతో అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గ్రామ ప్రజలందరి తరఫున వారికి వారి కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా నలివెల రవీందర్ జయ దంపతులకు కార్పొరేటర్ స్థానిక నాయకులు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ దంపతులకు సన్మానంఈ కార్యక్రమం అనంతరం గత ఐదు సంవత్సరాలుగా పార్టీలకతీతంగా డివిజన్ అభివృద్ధి కోసం కృషిచేసిన 37వ డివిజన్ మాజీ తాజా కార్పొరేటర్స్ భోగి సువర్ణ సురేష్ దంపతులకు పట్టువస్త్రాలు పెట్టి నలివెల రవీందర్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నలివెల రవీందర్ జయ దంపతుల కుటుంబ సభ్యులు నలివెల రమేష్ నలివేల నరేందర్ లతోపాటు స్థానిక నాయకులు ఎసి రెడ్డి రమేష్ బోయిని దూడయ్య బెడద వీరన్న సంగారబోయిన చందర్ హర్షం రాంబాబు అల్లం కేశవరాజు బోలుగడ్డ శ్రీనివాస్ మేకల కుమార్ బంగారు శీను, శిరబోయిన ఎల్లయ్య అంకతి వీరస్వామి, బాబురావు చుక్క రాజు సంగారబోయిన రాజేష్ మాదాసి మధు కలకోట్ల కుమార్ వనపర్తి కరుణాకర్, బొల్ల కిరణ్, పోయిన ప్రసాద్, నలివెల శివకుమార్ నలివెల ఐలయ్య శిరబోయిన కిరణ్ ఇగ్నేని ప్రతాప్ రాజబోయిన కుమార్ రాజభైన రాజమల్లు రాము రాజేష్ లతోపాటు తదితరులు మరియు పెన్షన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పట్టుచీరలు చూసి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే అందరూ నలుగువేల రవీందర్ జయ దంపతులను అభినందించారు.

# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి సన్మాన సభను.

## విజయవంతం చేయాలి వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం విలేకరుల సమావేశంలో రాజనాల మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖు మే నెల హంటర్ రోడ్డులో ని డి కన్వెన్షన్ హాల్ తొలిసారి రాజ్యసభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి ని సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది డి కన్వెన్షన్ హాల్ పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ ఐ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బీసీ సెల్ మైనార్టీ సెల్ వివిధ డివిజన్లో డివిజన్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సన్మాన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని మీ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి పిలుపునిచ్చారు వేం నరేందర్ రెడ్డి గారు రెండున్నర సంవత్సరాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ముందు పదంలో నడిపించడానికి రేవంత్ రెడ్డి కి కృషి చేశారని అది దృష్టిలో పెట్టుకొని రాహుల్ గాంధీ సోనియా గాంధీ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సభ్యునిగా నియమించడం జరిగింది చట్ట సభల్లో కేంద్ర అవినీతి పాలనను ఎండా కడతాడని ఈ పదవి ఇవ్వడం జరిగింది వేం నరేందర్ రెడ్డి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజనాల శ్రీహరి అందర్నీ కోరారు ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ సోలా విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతీ పేదవాడికి అండగా పీఎస్ఆర్ ట్రస్టు 147 మందికి రూ.10 వేల చొప్పున అందజేత..

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రతీ పేదవాడి కుటుంబానికి పీఎస్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన 147 కుటుంబాలకు పీఎస్ఆర్ ట్రస్టు నుంచి రూ. 10 వేల చొప్పున శుక్రవారం అందించారు. మృతుల కుటుంబాలను సందర్శించి...కుటుంబ సభ్యులను ఓదార్చి...ట్రస్టు ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...రాజకీయాలకు అతీతంగా మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం ను' అందిస్తున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఆర్థిక సహాయం ను అందిస్తాన్నారని అన్నారు. వారికి మంత్రి అండగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, పాకనాటి కన్నారెడ్డి, ఆనం వెంకటరెడ్డి, తిగుళ్ల భవాని, వడ్లమూడి నర్సయ్య, మందడి నాగశ్రీను, వుల్లోజి ప్రభుదాసు, కర్ల ఆశోక్, కొమ్మినేని విజయ్ బాబు, కొమ్మినేని పుష్పావతి, కర్ల ఏసు, బోయిన కొండలు, అప్పారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశంలో పాల్గొన్న. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిపి సన్ ప్రీత్ సింగ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ హంటర్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ ఎమ్మెల్యే మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా అమలవుతోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకు చేరుతున్నాయని చెప్పారు. మహిళల ఆర్థికాభివృద్ధి, విద్యా రంగ బలోపేతం, సామాజిక భద్రత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు.ప్రతి కుటుంబానికి జీవిత బీమా కల్పించే వినూత్న పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం తీసుకురానుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థుల హాజరు శాతం పెంపు కోసం ఈ విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, రైతు భరోసా వంటి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయని అన్నారు.మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. తెలంగాణ నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఎం సువిధా -- నాబార్డ్" శిక్షణ పూర్తి చేసిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌కు సంబంధించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.





# వరంగల్ జిల్లా ప్రధాన కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో. ఉచిత కంటి పరీక్ష శిబిరం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం వరంగల్ లక్షిపురం ప్రధాన కూరగాయల మార్కెట్ లో వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యాపారస్తులకు హామాలి కార్మికులకు గుమస్తాలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల పరికరాలతో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కంటి పరీక్షల్లో సుమారుగా 100కు పైగా మార్కెట్ సభ్యులు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కంటి పరీక్షలు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్వహించారనీ నిర్వాహకులు తెలియజేశారు ఈ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్య నిపుణులకు మార్కెట్ వర్తక సంఘం తరపున అధ్యక్షులు జారతి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జారతి శ్రీనివాస్ తో పాటు మల్లూరి బాబురావు, గులాం సర్వర్ మున్న, జారతి రమేష్, జారతి వెంకట్ ,పరుష గోపి, కర్ర వెంకన్న, పరుష వీరన్న,కాసర్ల రాజు, బేతి అశోక్, రావిశెట్టి శ్రీనివాస్,చుక్క రవి , పొక్కుల రజనీకాంత్, నాగరాజు, హరి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే డా.చదలవాడ 'ప్రజావేదిక' కు 42 వినతులు

## - సత్వర పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు

నీలగిరి వార్త

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తన కార్యాలయంలో శుక్రవారం 'ప్రజావేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సత్వర పరిష్కారం అందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ ప్రజావేదికలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సామాజిక పెన్షన్ల మంజూరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆర్థిక లావాదేవీల్లో జరిగిన మోసాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. మొత్తం 42 వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. మిగిలిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## సొసైటీ చైర్మన్ గా తీగ రమణయ్య బాధ్యతలు స్వీకరణ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గా తీగ రమణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 8 న డైరెక్టర్ మైశా శంకర్ ను పాలకవర్గం అంతా కలిసి అధ్యక్షుడు గా ఎన్నుకున్నారు. కాగా సోసైటీ లో తాను సీనియర్ సభ్యుడు గా ఉన్నానని రాయగూడెం కు చెందిన సోసైటీ మరో డైరెక్టర్ తీగ రమణయ్య హైకోర్టు ను ఆశ్రయించారు. సోసైటీ బైలా ప్రకారం తనకు అవకాశం కల్పించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా సహకార అధికారి అధ్యక్షుడు గా తీగ రమణయ్య ను నియమిస్తూ ఉత్తర్వలు జారీ చేశారు. శుక్రవారం సోసైటీ కార్యాలయం లో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... సొసైటీ బలోపేతం కు శక్తి వంచన । లేకుండా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. సోసైటీ అధ్యక్షుడు గా "బాధ్యతలు స్వీకరించిన రమణయ్య ను వివిధ పార్టీల నాయకులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి ఖమ్మం వెంకటేశ్వర్లు ఉన్నారు.



## ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచటం బాధ్యత గా తీసుకోవాలి జిల్లా టూరిజం ఇంచార్జీ అధికారి సునీల్ రెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని.. అది సామాజిక బాధ్యత అని జిల్లా పర్యాటక శాఖ ఇంచార్జీ అధికారి సునీల్రెడ్డి అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం బౌద్ధక్షేత్రం వద్ద స్వచ్ఛత కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పర్యావరణ పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. వ్యక్తిగత పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆరోగ్యం కు మించిన ఆస్థి మరొకటి లేదన్నారు. ఆ ఆరోగ్యం ను కాపాడుకునేందుకు పర్యావరణం ను సంరక్షించాలన్నారు. పర్యాటక ప్రాంతం ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మొక్కలు "నాటే కార్యక్రమం ను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్:శివ, వివిధ పంచాయతీల సర్పంచ్ లు శీలం వెంకటలక్ష్మి, రాంబాబు, ఆయా పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు...



## ఎండ దెబ్బతో ఆటో డ్రైవర్ విండ్ల సంతోష్ కుమార్ మృతి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలో ఆటో డ్రైవింగ్ చేస్తూ ఉపాధి పొందుతున్న ఆటో డ్రైవర్ వేసవి ఎండ తీవ్రత కారణంగా మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలిలావున్నాంుు. నగరంలోని ఖిలా వరంగల్ మండలం రంగశాయ్ పేట, శ్రీ సాయినగర్ గంగపుత్ర( బెస్త )కులానికి చెందిన విండ్ల సంతోష్ కుమార్( 49)గత ముప్పై సంవత్సరాలనుండి ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవానోపాది పొందుతున్నాడు.ప్రతిరోజు లాగే శుక్రవారం మధ్యాహ్నం తన ఆటో లో ప్రయాణీకులను ఎక్కించుకుని వరంగల్ బస్ స్టాండ్ ప్రాంతం లో ప్రయాణీకులను దింపి,దాహం తో ఉన్న తాను పక్కన మంచి నీరు తాగుతుండగానే క్రింద పడిపోయాడు .దీంతో తోటి ఆటో డ్రైవర్లు 108 అంబులెన్సు కు ఫోన్ చేసారు. దీంతో అంబులెన్సు సిబ్బంది పరీక్షలు చేయగా ముందే చనిపోయినట్లు నిర్దారణ చేసారు. అనంతరం మృతుని వివరాలు తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడం తో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు తో మృతున్ని ఇంటికి తీసుకెళ్లారు.గత ముప్పై సంవత్సరాలనుండి ఆటో డ్రైవింగ్ చేస్తూ జీవనోపాధి పొందుతున్న, వేసవి ఎండ తీవ్రత తో మృతి చెందిన విండ్ల సంతోష్ కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతుని భార్య గృహిణి కాగా ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. రంగశాయ్ పేట గంగపుత్ర సంఘం సభ్యుడైన సంతోష్ కుమార్ ను పలువురు సంఘం నాయకులు,సభ్యులు,తోటి ఆటో డ్రైవర్లు సందర్శించి నివాళ్లు అర్పించి సానుభూతి తెలిపారు.




## ప్రజల్లో భయాందోళన. స్థలాలు, ఇళ్లు కట్టకున్నా వారి కి నిద్ర కరువైంది.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఉర్సు ఎల్లమ్మ తాళ్ల మండువా ప్రాంతంలోని భూములన్ని వక్ఫ్ బోర్డు కు చెందిన వాని ప్రచారం చేయడం తగదు, లక్షలు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేసిన వారు, ఇళ్లు కట్టుకున్నా ప్రజలు భయాందోళన చెందుతున్నారని ఉర్సు, కరీమాబాద్ గౌడ సంఘం అధ్యక్షుడు బత్తిని అఖిల్ గౌడ్ తెలిపారు. పోలీసు కేసులు నమోదు చేస్తారని, నిర్మాణాలు ఆపాలనడంతో పేద, మద్య తరగతి వర్గాల ప్రజలకు వారం, పది రోజులుగా నిద్రపోవడం లేదన్నారు. శుక్రవారం ఉర్సు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం లో జరిగిన సమావేశంలో అఖిల్ గౌడ్ మాట్లాడుతూ 1954 నుంచి నేటి వరకు ప్రైవేటు పట్టాదారుల పేరుతో భూములు ఉన్నాయి. వా.ం.అశీ. 85/2003 కేసులో కేవలం నఆఅంఎఅంంవన టశీతీ నవటుబశ్రీ మాత్రమే నని, ఎక్కడ కూడా వక్ఫ్ బోర్డు భూమిగా ప్రకటించిలేదని స్పష్టం చేశారు.అసలు దర్గా స్థలం కేవలం 600 గజాలు మాత్రమేనని, ఇందుకు సంబంధించిన దస్తావేజులు ఖిలావరంగల్ వీ=ూ కి సమర్పించడం జరిగింది. సుమారు 150 ఏళ్లుగా మా పూర్వికులు ఇక్కడ తాటి చెట్లు గీసి, కల్లు అమ్మకం చేసి జీవనోపాధి పొందారు. కొంతమంది ముస్లింలతో రెండు, మూడు దపాలుగా కాంప్రమెజ్ కావడం జరిగింది, వారికి గౌడ కులం, పట్టాదారుల నుండి డబ్బులు కూడా చెల్లించడం జరిగింది.వరంగల్ జిల్లా కలెక్టర్ గారు, రెవెన్యూ శాఖాధికారులు సమగ్రమైన విచారణ జరిపించాలి, రెవెన్యూ రికార్డులో ఏ విధంగా ఉందో అదే విధంగా నిజమైన పట్టాదారులకు పూర్తి హక్కులు కల్పించాలని కోరుతున్నాము. సుమారు 150-200 కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. సమావేశంలో గౌడ కులం పెద్దలు నాగపూరి అశోక్, మడూరి సుధాకర్, నాగపూరి రాజు, కుమార స్వామి, బుజ్జి బాబు, బత్తిని సతీష్, పెద్ద నర్సయ్య, శ్యామ్, రమేష్, గొడిశాల సత్తిబాబు, పల్లె రవి, గట్టు రమేష్, ప్రవీణ్, బొమ్మగాని కుమారస్వామి, పోశాల మల్లేశం, కాలనీ పెద్దలు పూజారి విజయ్ తదితరులు పాల్గొన్నారు..



## అంతర్‌రాష్ట్ర దొంగలపై రైల్వే స్టేషన్లలో 24 గంటల పోలీసుల నిఘా.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత కొద్ది రోజులుగా ఇతర రాష్ట్రాలు నుండి ముఖ్యంగా ఉత్తర భారతదేశానికి చెందిన నేరగాళ్ళు ఇండ్ల చోరీలతో పాటు, చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో నిర్థారణ కావడం, ముఖ్యంగా దేశంలోని అన్ని రాష్ట్రాలను కలుపుతూ కేంద్ర బిందువుగా వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లు మారడంతో నేరగాళ్ళు రైలు మార్గాల ద్వారా ఇక్కడికి చేరుకోని పలు చోరీలకు పాల్పడటం, అనంతరం నిందితులు ఇదే రైలు మార్గం ద్వారా తిరిగి వారి స్వస్థలాలకు చేరకుంటున్నారు.ఇలాంటి నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అంతర్ రాష్ట్ర దొంగలకు చెక్ పెట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపోందించారు. ఇందులో భాగంగా అంతర్‌రాష్ట్ర దొంగలను ముందుగా గుర్తిండం అలాగే చోరీల కట్టడికై రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా క్రైమ్స్ అదనపు డిసిపి బాలస్వామి, సిసిఎస్ ఏసిపి సదయ్య అధ్వర్యంలో నాలుగు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. రెండు బృందాలు చోప్పున వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో ప్రభుత్వ రైల్వే పోలీసులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో విధులు నిర్వహిస్తారు. దేశంలోని వివిధ మార్గాల ద్వారా ముఖ్యంగా ఉత్తర భారత దేశం నుండి వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్లలో అగే రైళ్ళలో ఇక్కడకి చేరుకున్న ప్రయాణికుల్లో ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత ప్రయాణికులను గుర్తించి వారిని, వారి సామగ్రిని సైతం కుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వారి నుండి పూర్తి వివరాలను సేకరించిన అనంతరం ఈ ప్రత్యేక పోలీస్ బృందం సభ్యులు అనుమానిత వ్యక్తుల సంబంధిత వ్రేలి ముద్రలు, ముఖాలను ఫేస్ రికగ్నిజేషన్‌తో పాటు పోలీసుల వద్ద వున్న అధునిక పరిజ్ఞానంతో దేశంలోని నేరస్థులకు సంబంధించిన డాటా బెస్‌తో అనుసంధానం చేసి సంబంధిత అనుమానిత వ్యక్తులను పరీక్షంచడం జరుగుతుంది. ఈ తనిఖీల్లో ఒక వేళ తనిఖీ చేసిన వ్యక్తి గతంలో ఏదైన నేరానికి పాల్పడినట్లయితే క్షణాల్లో పోలీసులు వినియోగిస్తున్న టెక్నికల్ డివైజ్‌కు అనుమానితుడి పూర్తి వివరాలు చేరిపోతాయి. దీనితో తక్షణమే పోలీసులు అప్రమత్తమై సదరు అనుమానితులను అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఇదే సమయంలో ఈ బృందాలు తనిఖీలు చేసే సయమంలో అనుమానిత పూర్తి వివరాలను సైతం రికార్డుల రూపం భద్రపర్చడం జరుగుతుంది. నలుగురు సభ్యులు వున్న ప్రత్యేక బృందంలో ప్రతి రైల్వే స్టేషన్‌ల్లో షిఫ్టల వారిగా విధులు నిర్వహిస్తు నిరంతరం అనుమానితులను తనిఖీలు నిర్వహిస్తూ అంతరాష్ట్ర దొంగలకు చెక్ పెడుతున్నారు వరంగల్ కమిషనరేట్ పోలీసులు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.





### వార్డు అధికారులతో జీడబ్ల్యూఎంసీ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ సమీక్ష

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్ ఉప కమిషనర్లు సమ్మయ్య, ప్రసన్నరాణి, బిర్రు శ్రీనివాస్‌లతో కలిసి వార్డు అధికారుల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డు అధికారులు తమ విధులు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా పనిచేయాలని సూచించారు. పన్నుల సేకరణను వేగవంతం చేయడంతో పాటు వీధి దీపాల నిర్వహణ, మంచినీటి సరఫరా, లీకేజీల నివారణ, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో వనమహోత్సవం సందర్భంగా నాటిన మొక్కల సంరక్షణను నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా మొక్కలు ఎండిపోయినట్లయితే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు చర్యలు చేపట్టాలని సూచించారు.అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్న భవనాలను గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వార్డు అధికారులు ప్రతిరోజు తమ దినచర్య వివరాలను నమోదు చేసి తప్పనిసరిగా అడిషనల్ కమిషనర్ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వార్డు సిబ్బంది పాల్గొన్నారు.

# వస్తువులపై ధరల ముద్రణ

**బి జి పి దేశవ్యాప్త ఉద్యమం**

**ఏబిజిపి నేతలు నాగమల్ల సురేష్, నలువాల రాజేందర్, సురభి శ్రీధర్..**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

ఎం ఆర్ పి ప్రస్తుతం వినియోగదారుల రక్షణ సాధనం కాకుండా, మార్కెటింగ్ , ధరల మోసం చేసే సాధనంగా మారిందని, మాక్సిమం రిటైల్ ప్రైస్ (ఎమ్మార్పీ)నియంత్రణ చట్టం తీసుకురావాలని , వస్తువులపై ధరల ముద్రణ కోసం ఏ బి జి పి దేశవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తుందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగమల్ల సురేష్, జిల్లా అధ్యక్షులు నలువాల రాజేందర్ , కార్యదర్శి సురభి శ్రీధర్ తెలిపారు. వినియోగదారులుకు జరుగుతున్న అన్యాయం, మోసాలపై ఏ బి జి పి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ ద్వారా భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీలు తమ ఇష్టానుసారం అత్యధిక ఎమ్మార్పీ పెట్టి తర్వాత భారీ డిస్కౌంట్లు ప్రకటించి వినియోగదారులను మోసం చేస్తున్నాయన్నారు. అసలు తయారీ ఖర్చుతో పోలిస్తే ధరలు అనేక రెట్లు పెంచుతున్నారని ,.ఆన్‌లైన్లో మాల్స్‌లో ఒకే వస్తువుకు విపరీత ధర తేడాలు ఉంటున్నాయన్నారు. వినియోగదారుడికి అసలు ధర, లాభం, సరైన విలువ గురించి స్పష్టత ఉండడం లేదన్నారు. అందుకే ఎబిజీపి వినియోగదారులను చైతన్యవంతులు చేయడానికి, మోసాలను అరికట్టడానికి దేశవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ఎం.ఆర్.పి పై గరిష్ట పరిమితి (సీలింగ్) నిర్ణయించే చట్టం తీసుకురావాలనీ, ఉత్పత్తిపై తయారీ ఖర్చు జీఎస్టీ చెల్లించిన మొదటి అమ్మకపు ధరతప్పనిసరిగా

ముద్రించాలనీ,మోసపూరిత డిస్కౌంట్



లపై నిషేధం విధించాలనీ, ఎమ్మార్పీ దుర్వినియోగాన్నినియంత్రించేందుకు స్వతంత్ర కమిషన్/అథారిటీ ఏర్పాటు చేయాలని, ఉల్లంఘనలకు కఠిన శిక్షలు విధించేలా చట్ట సవరణలు చేయాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు . ప్రధాన డిమాండ్లను కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకు వెళ్లడానికి వినతిపత్రం సమర్పించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండల కలికోట గ్రామంలో మునిగంటి దేవరాజం ఇటీవల గుండెపోటుతో, పంది నర్సయ్య గారి తండ్రి నర్సయ్య ( బోడయ్య) ఇటీవల అనారోగ్యంతో, మునిగంటి దేవయ్య తల్లి రామవ్వ వడదెబ్బకు మృతి చెందగా బాధిత కుటుంబాలను లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల నాయకులు రవికుమార్, సర్పంచు రమేష్, నాయకులు గంగం గంగారెడ్డి, బొమ్మ రాజేశం, మునిగంటి గంగారామ్, గదనవేని మల్లేష్, లావుద్య రాజ్యానాయక్, కాటి గంగారెడ్డి, కోడిపల్లి లక్ష్మణ్, అంబటి గణేష్, జోగాపురం భూమయ్య, గదగానీ హరీష్ తదితరులు ఉన్నారు.



# పోక్సో కేసులో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ది అత్యుత్సాహం

**-బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి.**

నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి

బిఆర్ఎస్ పార్టీలో ఉనికి కోసం ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతిగా ప్రవర్తిస్తున్నారని, ప్రధానంగా పోక్సో కేసు విషయంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అతి ఉత్సాహం మితిమీరిపోయిందని , ఆయన చేస్తున్న వాదనలు , స్టేట్మెంట్స్ విచారణను ప్రభావితం చేసేలా ఉన్నాయని , ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అనవసర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి అన్నారు..బండి భగీరథ్ పై పోక్సో కేసు నమోదైన సందర్భంగా భాధితుల కంటే ఎక్కువగా స్పందిస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యవహార శైలి పై శుక్రవారం రోజున సుగుర్తి జగదీశ్వర చారి స్పందించి మాట్లాడారు. .ఆర్ ఎస్ ప్రవీణ్ నిజంగా భాధితుల కోసం కాకుండా కేవలం తన రాజకీయ మైలేజీ కోసమే మాట్లాడుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.తెలంగాణ లో ఎంతో మంది మైనర్ బాలికలు, మహిళలు అత్యాచారానికి గురైనప్పుడు ఏ మాత్రం స్పందించని ప్రవీణ్ ఇంతలా స్పందించడంలో కారణమేందని ప్రశ్నించారు.భగీరథ్ పై నమోదైన కేసు విషయంలో వాస్తవాలు వెల్లడయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిందని తెలినప్పటికీ,ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడటం సమంజసం కాదని అన్నారు.కోర్టులో ఉన్నటువంటి అంశాన్ని మీడియా ముందు మాట్లాడటమనేది సబ్ జ్యూడిస్ మ్యాటర్ అవుతుందని తెలిసి కూడా ఇలా ప్రవర్తించడం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధం కాదా అని ప్రశ్నించారు.భాధితులకు సంబందించిన ఆదారాలేమైనా ఉంటే సిట్ కు అప్పగించాలి కానీ ప్రతీరోజొక మీడియా సమావేశం నిర్వహించి, గోప్యంగా జరుగుతున్న విచారణను ప్రభావితం చేసేలా మాట్లాడటం కరెక్ట్ కాదని ప్రవీణ్ కు సూచించారు. వాస్తవాలను వెలికితీసే పోలీస్ వ్యవస్థ,న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ, సోషల్ మీడియా ద్వారా, ప్రెస్ మీట్ ల ద్వారా అవాస్తవాలను ప్రచారం చేయడం కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ నాయకులైన బండి సంజయ్ పై కక్ష సాధింపు చర్యేనని పేర్కొన్నారు.పోక్సో వంటి సున్నితమైన చట్టాన్ని రాజకీయ లాభాల కోసం వాడుకోవడమనే బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆలోచనలను న్యాయ వ్యవస్థ గమనిస్తుందని అన్నారు.కొడుకు తప్పు చేసినట్లుగా చూపించే కేసులో తండ్రిని ముద్దాయిగా చూపాలనుకోవడమనేది వ్యక్తిగత నేర భాద్యత అనే రాజ్యాంగ సూత్రానికి విరుద్ధమని అన్నారు.విచారణ పూర్తి కాకముందే రాజకీయ తీర్పులివ్వడం బా ద ్ య తా రా వి ా త్ య వ ం ని పేర్కొన్నారు.బహుజన రాజ్యాధికారమే లక్ష్యమని రాజకీయాల్లో ప్రవేశించి, దేవుళ్లను పూజించవద్దని, అగ్రవర్ణాలతో అంటకాగరాదని తప్పుడు ప్రచారాలు చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను, బహుజనులను విడదీసే ప్రయత్నం చేసిన చరిత్ర ప్రవీణ్ కుమార్ దని విమర్శించారు.గతంలో బీఎస్పి లో ఉన్నప్పుడు కేసీఆర్ ను, కేటీఆర్ ను తిట్టి



మళ్ళీ అదే పార్టీ లో బానిస బతుకుతున్న ప్రవీణ్ కు విశ్వసనీయత లేదని అన్నారు.భగీరథ్ కేసులో ప్రవీణ్ కుమార్ అత్యుత్సాహన్ని తగ్గించుకొని రాష్ట్రం లో జరుగుతున్న ఎన్నో అన్యాయాలపై స్పందించి భాదితులకు న్యాయం చేసే మేధావి గా ఉండాలే తప్ప,బీఆర్ఎస్ పార్టీ కి బానిస గా మారొద్దని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఎస్పీ మహేష్ బీ గితె తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జయ జయహే తెలంగాణ గీతాన్ని వినిపించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు. జిల్లాలో అమలు అవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, పనులపై రూపొందించిన వీడియోను ప్రదర్శించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద మార్చి 6వ తేదీ నుంచి వివిధ శాఖల ఆద్వర్యంలో చేపట్టిన పనులు, పురోగతి, అవగాహన సదస్సులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, ఎంపీడీఓ లకు కంప్యూటర్లు, ప్రింటర్లు అందజేశారు. చేనేత జౌళి శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ, ఉద్యానవన, మహిళా సంఘాలు, మత్స్య శాఖ తదితర శాఖల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వాటి సమాచారాన్ని సభకు వచ్చిన ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు






# రైతులు అధైర్యపడొద్దు.. ప్రతి గింజనూ ప్రభుత్వమే కొంటుంది: మార్కెట్ కమిటీ చైర్మన్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను ఆకస్మికంగా సందర్శించిన వేములవాడ మార్కెట్ చైర్మన్తరుగు, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదు: రొండి రాజు హెచ్చరికరైస్ మిల్లర్లు నిబంధనలు పాటించాల్సిందే.. క్షేత్రస్థాయిలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పరిశీలనఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి వరి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి అధైర్యానికి లోనుకావద్దని వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు భరోసా ఇచ్చారు. వేములవాడ గ్రామీణ మండలం మర్రిపల్లి లోని పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు స్థానిక రైస్ మిల్లులను ఆయన శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో సాగుతున్న కొనుగోలు ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, తూకం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశమై ధాన్యం దిగుమతులపై చర్చించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన పంటను అమ్ముకునే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ప్రతి గింజను మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఇదే



సమయంలో రైస్ మిల్లర్ల తీరుపై ఆయన కీలక సూచనలు చేశారు. తరుగు, తేమ, తాలు నెపంతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని, నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని మిల్లర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# బిజెపి బస్తీబాట కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరిణ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగలి శ్రీకాంత్ ప్రత్యేకంగా రూపొందించి బిజెపి బస్తీబాట కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు మరియు బీజేపీ తెలంగాణ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కరపత్రాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలు, రైతులు, మహిళలు, యువత సంక్షేమ పథకాల వివరాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని, ప్రతి కార్యకర్త ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ ఎస్సీ మోర్చారాష్ట్ర సెక్రటరీ సంటిమహేష్ పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది అని తెలిపారు మరియు శుక్రవారం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దగ్గర కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విందు ఏర్పాటు చేసిన సందర్భంగా విందులో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

